ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 25-08- 2026 | సంపుటి: 17, సంచిక: 143, | నిజామాబాద్, | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## తెలంగాణ పట్ల

# కేంద్రం వివక్ష



**తెలంగాణ పర్యటనకు అనుమతి నిరాకరణపై సీఎం ఆగ్రహం**

**రాజకీయ కారణాలతో తిరస్కరించడం 4 కోట్ల తెలంగాణ ప్రజలకు అవమానం**

**పెట్టుబడులు, విద్య, క్రీడల కోసమే అమెరికా పర్యటన**

**గుజరాత్‌కు అనుమతించి తెలంగాణకు ఎందుకు నిరాకరణ?: సీఎం**

హైదరాబాద్, ఆగస్టు 24 (ప్రజాకలం) :

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తన అమెరికా పర్యటనను అడ్డుకోవడం గుజరాత్ ఆధిపత్యానికి నిదర్శనమని అన్నారు. ఇది ఆక్షేపనీయమని చెప్పారు. కేంద్రం రాజకీయ కారణాలతో వ్యవహరించిందని, ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమేనని రేవంత్ అన్నారు. కేంద్రప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరిని అందరూ ఖండించాలని సీఎం పులుపునిచ్చారు. ప్రధాని మోదీ దేశానికి ప్రధానిగా కాకుండా గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని, భారత్‌కు వచ్చే పెట్టుబుడులన్నీ గుజరాత్‌కే మళ్లించాలని మోదీ చూస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా పర్యటనను అడ్డుకున్నా .. తన లక్ష్యాన్ని మాత్రం అడ్డుకోలేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 పేరిట పెట్టుబడల సదస్సును డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్‌లో సిటీలో నిర్వ హిస్తున్నామని, ఇందులో హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తామని సీఎం తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...

### పార్టీ అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యం

**కొండా సురేఖ, సుస్మిత వివాదంపై సీఎం స్పందన**

మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మితకు సంబంధించిన వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని మీడియా అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానంగా చెప్పారు. ఈ వ్యవహారాన్ని ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీ (డిసిప్లినరీ కమిటీ) పరిశీలిస్తోందని తెలిపారు. పార్టీలో క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా నాయకులైనా.. కార్యకర్తలైనా ప్రతి ఒక్కరూ దానికి కట్టుబడి ఉండాల్సిందే అని ఆయన తేల్చిచెప్పారు. అదే సమయంలో పార్టీ అంతర్గత వ్యవహారాల గురించి తాను బహిరంగంగా మాట్లాడబోనని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు లేదా అభిప్రాయాలు ఉంటే పార్టీ వేదికలపైనే చర్చించుకోవాలని, క్రమశిక్షణ కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.



## సింగరేణిని కాపాడుకుంటూ..

# లాభాల బాటలో నడిపిస్తాం

**బిఎస్ఎన్ఎల్‌లా మారకుండా సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు కై క్రిటికల్ మినరల్స్ వైపు అడుగులు!**

బొగ్గుకే పరిమితం కాకుండా బంగారం, లిథియం మైనింగ్‌లోకి సింగరేణి

ఎన్‌టీపీసీ స్థాయిలో సింగరేణిని నిలబెట్టడమే మా ప్రభుత్వ ధ్యేయం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

భట్టి విక్రమార్క సమర్థవంతమైన నాయకత్వంలో సింగరేణి మరింత బలోపేతం అవుతుంది: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.

సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం పాటుపడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని సన్మానించిన సింగరేణి యూనియన్ నాయకులు

హైదరాబాద్, ఆగస్టు 24 (ప్రజాకలం) :

తెలంగాణ రాష్ట్రానికి ఆత్మ లాంటి అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు కూడా లాభదాయక సంస్థగా అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం దిశా నిర్దేశం చేస్తూ కంపెనీ మనుగడకు కీలకమైన బొగ్గు బ్లాక్‌లు సాధించడంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



**ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

7

## పేదలకు ఆహార భద్రత కల్పించడమే

# ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- ధర్మపురిలో 5,407 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి**



వెల్గటూర్, ఆగస్టు 24, ప్రజాకలం, ప్రతినిధి : పేద, మధ్యతరగతి కుటుం బాలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా, ధర్మపురి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని 8 రేషన్ షాపుల పరిధిలో 5,407 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేసి నట్లు తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...



## మొక్కల సంరక్షణ, మనుగడపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలి**

- మొక్కల మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలి
- నేడు(ఆగస్టు 25) రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో భారీగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలి
- వన మహోత్సవ లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్/మహబూబ్‌నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 24:

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో (నేడు) ఆగస్టు 25 న భారీగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం, వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. మంగళవారం (ఆగస్టు 25 న) వన మహోత్సవంలో భాగంగా అన్ని జిల్లాల్లో భారీ స్థాయి లో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలను

తరువాయి 2వ పేజీలో...

# అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు - మంథనిలో సబ్‌స్టేషన్, కమాన్‌పూర్‌లో తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం**




పెద్దపల్లి,ఆగస్టు 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజా సంక్షేమం,అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.సోమవారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గంగాపురి వద్ద రూ.2.55 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను,కమాన్‌పూర్ మండలంలో రూ.75 లక్షలతో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.మంథని ప్రాంతంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన ఈ సబ్‌స్టేషన్ రైతులు, గృహ వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ధరణి వ్యవస్థలోని లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి' ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి భూ రీ-సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రజలకు సేవా కేంద్రంగా నిలవాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పారదర్శకంగా, సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,ఆర్డీవో సురేష్, తహసీల్దార్ వాసంతి తదితరులు పాల్గొన్నారు.

## ఏమి కొనేటట్టు లేదు..!

# ఏమి తినేటట్టు లేదు..!!

ప్రజా కలం ప్రత్యేకం..

**ఆకాశాన్నంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు..!**

కిలో 70 రూపాయలు దాటుతున్న చక్కర..! - ఉల్లిది అదే పరిస్థితి..!?

బ్రేకులు లేకుండా పెరుగుతున్న రేట్లు..! చాలా వాటికి బ్రేక్ లేస్తున్న ప్రజలు..!!

ఆదాయం తక్కువ.. వ్యయం ఎక్కువైతే ఎలా అని ప్రశ్నిస్తున్న మధ్యతరగతి ప్రజలు

మా బతుకులు మరింత భారంగా మార్చొద్దు అంటూ వేడుకలు..!



**మహబూబ్ నగర్ ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 24**

రెక్కాడితే డొక్కాడుతుందో లేదో తెలియదు కానీ.. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధరలను చూస్తే మాత్రం రెక్కా డొక్కా రెండో ఆడకపోవడం ఖాయంగా కనిపిస్తుంది...! తిండి తినాలంటే వస్తువులు కావాలి.. ఆ వస్తువులను కొనుగోలు చేయాలంటే డబ్బు కావాలి.. అంత డబ్బు పెట్టి కొనుగోలు చేసి తినే శక్తి తమకు లేకుండా పోతుందని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు లబోదిబోమంటున్నారు.

తరువాయి 2వ పేజీలో...



## 24 నుంచి 36 గంటల్లో సమస్యల పరిష్కారం

**22ఏ నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి**

హైదరాబాద్, ఆగస్టు 24, (న్యూస్ పల్స్)

సంచలనంగా మారిన 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై గత కొన్ని రోజులుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములు, నిషేధిత భూములు కాకున్నా ఈ జాబితాలో ఉండి, స్లాట్ బుక్ చేసుకున్న భూముల

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణ పట్ల

# కేంద్రం వివక్ష

మొదటి పేజీ తరువాయి...

'రాష్ట్రాల కలయికనే కేంద్ర ప్రభుత్వం. ఇది భారత దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి, విద్య, క్రీడలు, పెట్టుబడులు లక్ష్యంగా మా విదేశీ పర్యటన కార్యాచరణ రూపొందించుకున్నాం. తెలంగాణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ఒక కార్యాచరణ తీసుకుని ముం దుకెళుతోంది' అని సీఎం వివరించారు. తాను తెలంగాణ కు చెందిన కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావడమే విదేశీ పర్యటనకు అడ్డుకోవడానికి కారణమన్నారు. ఒక సీఎం విదేశీ పర్యటనకు వెళ్లితే విదేశీ రాయబారులు వెంటనే ఉంటారని, ప్రతి కార్యక్రమాన్ని వారు పర్యవేక్షిస్తారని తెలిపారు. అమెరికా పర్యటనలో మమ్దానీని తను కలుసుకుంటే వచ్చిన నష్టమేంటని సీఎం ప్రశ్నించారు. మమ్దానీ న్యూ యార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయరని, ఆయనేమీ అసాంఘిక శక్తి కాదని సీఎం పేర్కొన్నారు.

**విచక్షణ కోల్పోయి విమర్శలు**

'విదేశీ పర్యటనకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వ శాఖకు పూర్తి సమాచారం అందించాం. విదేశీ వ్యవహారా ల మంత్రిత్వ శాఖ .. ఇంగ్లాండ్‌కు అనుమతి ఇచ్చి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించింది. ఈ విషయంలో కేంద్రం వైఖరిని అందరూ తప్పుపట్టారు. నా పర్యటనను తిరస్కరించడమే కాకుండా బీజేపీ నాయకులు రాజకీయం గా నాపై వ్యక్తిగత ఆరోపణలు చేశారు. బీజేపీ నాయకులు విచక్షణ కోల్పోయి ప్రభుత్వంపై, అధికారిక పర్యటనపై తప్పుడు ప్రకటనలు చేశారు. బీజేపీ వైఖరిపై రాజకీయ అంశాలను నేను ప్రస్తావించదలచు కోలేదు. ఇది రెండు ప్రభుత్వాలకు సంబంధించిన అంశం. అమెరికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించాం. రాజకీయపరమైన నిర్ణయాలతో పర్యటనను తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఆ రాజకీయ కారణాలు ఏమిటో ప్రధాని మోదీ చెప్పాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. తన అధికారిక పర్యటనపై బీజేపీ నేతలు కేంద్రానికి అవాస్తవాలు చెప్పి తప్పుదోవ పట్టించారని సీఎం మండిపడ్డారు.

**గుజరాత్ సీఎంకు ఎలా అనుమతిచ్చారు..?**

వైబ్రంట్ గుజరాత్ అని పెట్టుబడుల కోసం ఆగస్టు 17 నుంచి 28 వరకు అమెరికా, కెనడాలలో గుజరాత్ ముఖ్యమంత్రి పర్యటించారని, ఈ పర్యటనకు గుజరాత్ ముఖ్యమంత్రిని అనుమతించిన కేంద్రం, తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా అమెరికాలో పర్యటించాలను కుంటే తమను అడ్డుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. గుజరాత్ సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడే ఉన్నారని సీఎం గుర్తు చేశారు. 'నా విదేశీ పర్యటనలో విష యం లేదనుకుంటే ఇంగ్లాండ్‌కు ఎందుకు అనుమతి ఇచ్చారు? అమెరికాకు ఎందుకు తిరస్కరించారు? మహాత్మాగాంధీ, అంబేద్కర్ ఇంగ్లాండ్‌లో చదువుకుని దేశానికి దార్శనికులుగా మారారు. ఆర్థికంగా వెనకబడిన వారు విదేశాల్లో చదువుకునే పరిస్థితి ఉండదు. విదేశీ చదువులను, క్రీడలను ఇక్కడికి తీసుకురావాలని మేం ప్రయత్నిస్తు న్నాం. ఇందుకు విదేశీ పర్యటనలు ఉపయోగపడుతాయని భావించాం. ప్రధాని ఇంకా గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు తప్ప భారత ప్రధానిగా వ్యవహరించడం లేదు ' అని విమర్శించారు.

**తెలంగాణకు అవమానం..**

'నా విదేశీపర్యట అడ్డుకోవడమంటే.. రేవంత్‌రెడ్డికి వ్యక్తిగతంగా జరిగిన అవమానం కాదు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యా యం. ఇది రాజకీయ వివక్షనే. దీనిని రాజకీయాలకు అతీతంగా ఖండించాల్సిన అవసరం ఉంది. గుజరాత్ అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందనే నా పర్యటనను కేంద్రం అడ్డుకుంది తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనను కేంద్రం అడ్డుకోవడమంటే తెలంగాణ అభివృద్ధిని వ్యతిరేకించడమే. కేంద్రం వైఖరి చూస్తోంటే స్పష్టంగా తెలంగాణపై వివక్ష కనిపిస్తోంది. మా ఎంపీలు ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తారు. మేమంతా కేంద్రం వైఖరిని ముక్త కంఠంతో ఖండిస్తున్నాం. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం' అని సీఎం విమర్శించారు. తన పర్యటనను అడ్డుకోవడంపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ శ్రేణులతోపాటు విద్య, క్రీడల విధానాలు, పెట్టుబడుల విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతకు మేలు కలుగుతుందని నమ్మే వారంతా తప్పుపట్టారని సీఎం తెలిపా రు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు సపోర్టు చేస్తారా..? తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తారా..? అనేది తేల్చుకోవాలని సీఎం హితవు పలికారు.

**పెట్టుబడులపై ఆవేదన..**

'విదేశీపర్యటకు సంబంధించి ముఖ్యమంత్రి సరైన వివరాలు ఇవ్వలేదని మాట్లాడుతున్నారు. ఇది అధికారిక పర్యటన. మా కార్యక్రమాలు అన్నీ భారత రాయబార కార్యాలయం పర్యవేక్షణలో జరుగుతాయి. ఇది చాటుమాటుగా జరిగే వ్యవహారం కాదు. అన్ని వివరాలను విదేశీ వ్యవహారా ల శాఖకు అందించాం. తెలంగాణ అంటే మోదీకి వివక్ష.. చిన్న చూపు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు గుజరాతీ నాయకత్వం చేస్తున్న కుట్ర. రాజకీయ పార్టీల మధ్య సిద్ధాంత వైరుధ్యాలు ఉం డొచ్చు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండాలి. కేంద్రం వైఖరి సత్సంబంధాలను దెబ్బతీసేలా ఉంది. ప్రధాని మోదీ, బీజేపీ ముఖ్యమంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లొచ్చు కానీ తెలంగాణ సీఎంగా నా పర్యటనను అడ్డుకుంటారట. కేంద్రం వైఖరితో తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులు రాకుండా పోతాయన్నదే మా ఆవేదన. తెలంగాణ అభివృద్ధి కోసం కచ్చితంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తాం' అని సీఎం తెలిపారు.

**మోదీ పాక్‌కు వెళ్లొచ్చా..?**

నరేంద్ర మోదీ ప్రధానిగా పాకిస్తాన్ వెళ్లి.. ఆయన మిత్రుడితో కలిసి బిర్యాని తినిరాలేదా..? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారని, వారి అమెరికా పర్యటలకు కేంద్రం అనుమతులు ఇస్తోందన్నారు. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడం లేదు' అని అన్నారు. తాను హార్వర్డ్ యూనివర్సిటీలో చదివానని, ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి తనకు ఆహ్వానం ఉందని తెలిపారు. మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లిందని, నిరంకుశత్వం పెరిగిందన్నారు. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని, ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు.

## సింగరేణిని కాపాడుకుంటూ..

# లాభాల బాటలో నడిపిస్తాం

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాక్‌లను తీసుకోకపోవడం, ఉన్న గనులను మూసివేయడం వల్ల సింగరేణికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఐదారు సంవత్సరాల్లో సంస్థ మూతపడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు గట్టి పట్టుదలతో నైని కోల్ బ్లాక్‌ను సాధించామని చెప్పారు. 2013లో యూపీఏ ప్రభుత్వం సింగరేణికి రీ-అసైన్ చేసిన తాడిచర్ల-2 కోల్ బ్లాక్ విషయాన్ని కేంద్రంతో మాట్లాడి మైనింగ్ లీజు దక్కించుకోవడంలోహూ ప్రభుత్వం సఫలమైందని తెలిపారు. అంతేకాకుండా జెన్కోను ఒప్పించి, సింగరేణికి వేలంలో మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ -2 దక్కేలా కృషి చేశామన్నారు. ఒడిశాలోని 'నైనీ' బ్లాక్ సమస్యల పరిష్కారానికి స్వయంగా వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి మార్గం సుగమం చేశామని వెల్లడించారు.

ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో సోలార్, విండ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులోకి వస్తుండటంతో భవిష్యత్తులో థర్మల్ పవర్ డిమాండ్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. కేవలం బొగ్గుపైనే ఆధారపడితే సింగరేణి కూడా ఒకప్పటి దీమీలా వెనుకబడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే ప్రపంచ మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి 'క్రిటికల్ మినరల్స్' (కీలక ఖనిజాలు) మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ?అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించామని డిప్యూటీ సీఎం చెప్పారు.

ఇప్పటికే కర్ణాటకలోని ఒక గోల్డ్ మైన్ వేలంలో పాల్గొని సాధించామని, ఆ గని ద్వారాహూ భవిష్యత్ లో అక్కడ మైనింగ్ చేస్తే సింగరేణికి నిరంతరం రాయల్టీ లేదా ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం సింగరేణిలో 43,000 నుండి 45,000 మంది శాశ్వత ఉద్యోగులు, మరో 30,000 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా సరే మైనింగ్ బ్లాక్‌లను దక్కించుకునేలా ముందుకు వెళ్లాలన్నారు. 100 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థనుహాహా అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగాహాహా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ సమష్టిగా పనిచేసి కంపెనీని ఉన్నత స్థాయిలో నిలవడానికి సహకరించాలన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్థవంతమైన, డైనమిక్ నాయకత్వంలో సింగరేణి సంస్థ కొత్త గనుల ప్రారంభం, వ్యాపార విస్తరణ మరియు నూతన ప్రాజెక్టులతో శరవేగంగా ముందుకు సాగుతోందని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కొనియాడారు. భవిష్యత్తులో సింగరేణిని దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. సింగరేణి గొప్పతనాన్ని ఎన్నో వేదికలపై ప్రశంసించానని ఆయన గుర్తుచేసుకున్నారు. సింగరేణి మనమందరం గర్వపడాల్సిన ప్రతిష్టాత్మకమైన సంస్థ అని అభివర్ణించారు.

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి, ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ లక్ష్మీపతి గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కోసం అతికీలకమైన నైనీ బొగ్గు బ్లాక్ సాధన కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క స్వయంగా ఒడిశా వెళ్లి అక్కడ ముఖ్యమంత్రిని, స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలిసి వారందరినీ ఒప్పించి అన్ని అనుమతులు సాధించారని కొనియాడారు. ఆయన కృషి ఫలితంగా గత ఏడాది నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని, రాష్ట్ర ఇంధన అవసరాల కోసం ఈ నెలలో తొలి బొగ్గు రేకును సింగరేణికి కూడా రవాణా చేయడం సాధ్యమైందన్నారు. అదే సమయంలో 2013లో యూపీఏ ప్రభుత్వ కేటాయించిన తాడిచెర్ల - 2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు సాధించడంలోనూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేశారని ప్రశంసించారు. అదే సమయంలో బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా గత బీఆర్ఎస్ పాలకులు సింగరేణిని అడ్డుకోవడం వల్ల కంపెనీ మనుగడకు కీలకమైన రెండు కీలక గనులను సంస్థ చేజార్చుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సింగరేణిలో బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనడానికి సింగరేణికి అనుమతి ఇవ్వడం వల్ల ఇటీవలే మణుగూరు డిప్‌సైడ్ -2 బ్లాక్‌ను సింగరేణి చేజిక్కించుకుందని వారు వివరించారు. బొగ్గు ఉత్పత్తికి పరిమితమైన సింగరేణి సంస్థను కీలక ఖనిజ రంగం వైపు తీసుకెళ్తు అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నా రని పేర్కొన్నారు.

కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజ అన్వేషణ లైసెన్స్ కూడా సింగరేణి దక్కించుకోవడంలో ప్రజా ప్రభుత్వంలో సింగరేణి సాధించిన మరో విజయమన్నారు. అదే సమయంలో కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ పంపిణీ చరిత్రాత్మకమన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల వందల మంది లబ్ధిపొందారన్నారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సింగరేణిహూ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ శ్రీ రాజ్ కుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ నర్సింహారెడ్డి, అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ లక్ష్మీపతి గౌడ్, శ్రీ పెద్ది నర్సింహులు, అన్ని ఏరియాలకు సంబంధించిన గుర్తింపు, ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పేదలకు ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల కు దూరం కాకుండాచర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు రేషన్ సరుకులు పొందడం తో పాటు ప్రభుత్వం అమ లు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వారికి మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆహార భద్రత, సామాజిక భద్రత కల్పించేం దుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు సమన్వయం తో పని చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాలశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలి




మొదటి పేజీ తరువాయి...

నిర్వహించి, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ప్రతి మండలం, గ్రామం, పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి, కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలను నాటాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని సూచించారు.

అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని అన్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, వన మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, జిల్లా అధికారులు అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి సామూహిక వనమహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ ,అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి వెంకట్రాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 24 నుంచి 36 గంటల్లో సమస్యల పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

సమస్యను 24 గంటల నుంచి 36 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. ఆర్డర్స్ అన్నీ సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామని, 22ఏ బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. స్లాట్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిషేధిత భూముల జాబితాలో మావి ఉన్నాయి అంటూ ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సమస్య సృష్టించాలని చూస్తున్నాయని మండిపడ్డారు. కొన్ని నిజాలున్నప్పటికీ, అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ప్రతి సోమవారం జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై సమీక్షలో నిజాలను అడిగి తెలుసుకుంటున్నాం. జెన్యూన్‌గా 22ఏలో మా భూములు ఉన్నాయి. ప్రభుత్వ వేలంలో కొనుక్కున్నాం. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ కొందరికి సమస్య ఉంది. కొన్ని భూముల జాబితా క్లియర్ కాగా, మరికొన్ని భూముల ఆర్డర్స్ ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేస్తాం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన అధికారులు, స్టాంప్స్ రిజిస్ట్రేషన్లు, సంబంధిత శాఖల అధికారులతో రివ్యూ చేసుకుని అజమీఇ ప్రాంతంలో రైతులు, భూములున్న ఇతర ఆసాములకు సమస్యలపై అవగాహన కల్పిస్తున్నాం. భూముల సమస్యల పరిష్కారానికి త్వరలోనే జీవో కాపీలు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేస్తాం. స్లాట్స్ బుక్ చేసుకున్న వారిలో 98 శాతం మందివి రిజిస్ట్రేషన్స్ పూర్తవుతాయి. గతంలో 22ఏ కింద గతంలో రిలాక్సేషన్ ఇచ్చిన భూములు మళ్లీ ఆ జాబితాలో వచ్చినా పరిష్కరిస్తాం. కొన్నిచోట్ల దేవాదాయ శాఖ భూములు, భూదాన్ భూములకు స్లాట్స్ బుక్ చేసుకున్నారు. అలాంటి భూములకు రిజిస్ట్రేషన్ చేయడం లేదు. గతంలో స్లాట్స్ బుక్ చేసుకుని పలు కారణాలతో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి ఆ ఛార్జీలను తిరిగి చెల్లిస్తాం. టోల్ ఫ్రీ నెంబర్ 17న ప్రకటించాం. ఆగస్టు 18నుంచి కాల్స్ తీసుకున్నాం. టోల్ ఫ్రీ నెంబర్లను 20కి పెంచాం. మొదటిరోజు 116 కాల్స్ వచ్చాయి. 19న 168, 20న 200 కాల్స్, 21వ తేదీన 360 కాల్స్, 22న 309 కాల్స్ వచ్చాయి. దాదాపు 1162 కాల్స్ లో అగ్రికల్చర్ ల్యాండ్ కు సంబంధించి 614, నాన్ అగ్రికల్చర్ భూముల కోసం 547 కాల్స్ వచ్చాయి. ఈ కాల్స్ లో ఓవర్ లాప్ కాల్స్, రిపీటెడ్ తీసివేస్తే 980 కాల్స్ రాగా.. అగ్రికల్చర్ భూమలకు 547, నాన్ అగ్రికల్చర్ కు సంబంధించి 433 కాల్స్ వచ్చాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 258 కాల్స్, మేడ్చల్ 149, సంగారెడ్డిలో 82, కామారెడ్డిలో 44, భువనగిరిలో 40 కాల్స్ సహా ఇతర జిల్లాల నుంచి కూడా టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చాయి. వీటిలో ప్రభుత్వ భూములు కాకుండా, జెన్యూన్ భూముల రిజిస్ట్రేషన్ ను 24 గంటల నుంచి 36 గంటల్లో పరిష్కరిస్తాం. భవిష్యత్తులోనూ ఫాస్ట్‌ట్రాక్‌లో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్య పరిష్కరిస్తాం. సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన భూముల జాబితా ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ సమస్య లేకుండా చేస్తామని' మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొందరు ప్రస్తుత పరిస్థితిని అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసుందుకు దొంగ జీవోలు విడుల చేస్తున్నారని మంత్రి పొంగులేటి తెలిపారు. 22-04-2026 తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ సంతకం చేశారని, మాకు ఎందుకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని దొంగ జీవో, డాక్యుమెంట్స్ క్రియేట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పలు జిల్లాల్లో ఇలాంటి ఫేక్ డాక్యుమెంట్స్, ఫేక్ లెటర్లు, ఫేక్ జీవో పేపర్లు వైరల్ చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫేక్ జీవోలు, డాక్యుమెంట్లు తయారుచేసినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## ఏమి కొనేటట్టు లేదు..!

# ఏమి తినేటట్టు లేదు..!!

మొదటి పేజీ తరువాయి...

రోజురోజుకు పలు రకాల నిత్యవసర సరుకులు ధరలు ఆకాశానందుతున్నాయని, ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదని బాధపడుతున్నారు. చాలీచాలని సంపాదనతో పెరుగుతున్న ధరలను ఎలా తట్టుకోవాలని మదన పడుతున్నారు. కొనబోతే కొలిమి అన్న చందంగా తమ పరిస్థితి తయారయిందని పేర్కొంటున్నారు. ప్రతిరోజు అవసరమయ్యే కూరగాయలు మొదలుకొని పప్పు దినుసులు, బియ్యం, పెట్రోల్ ధరల వరకు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలకు బ్రేకులు లేకుండా పెరుగుతుండడంతో అనేక రకాల వస్తువుల కొనుగోలుకు తాము బ్రేకులు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని చింతిస్తున్నారు.

**ఏమి కొనేటట్టు లేదు.. ఏమి తినేటట్టు లేదు..!**

మార్కెట్లో ప్రస్తుతం నిత్యవసర సరుకులతో పాటు ప్రతి వస్తువు యొక్క ధరలు పెరిగిపోతుండడంతో అంతంత మాత్రమే సాగుతున్న సంసారాలను ఎలా ఈడ్చుకు రావాలో అర్థం కావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడబెట్టడం దేవుడెరుగుని, ఆదాయ వ్యాయాలకు పొంతన లేకుండా పోతుందని అంటున్నారు. ధరలను చూసి చాలా వస్తువులను వదులుకోవాల్సి వస్తుందని, ఏది కొనాలన్నా భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నట్టుండి రేటు మార్కెట్లో పెంచడం వల్ల తమ కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. ధరల సమతుల్యత దెబ్బతింటే మధ్యతరగతి ప్రజల నడ్డి విరగడం ఖాయమని భావిస్తున్నారు. మార్కెట్లో ఏ సరుకును కొనాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిన అవసరం ఏర్పడిందని అభిప్రాయపడుతున్నారు.

**ఆకుకూరలు మొదలుకొని అన్నిటికి రెక్కలు..!?**

ప్రస్తుతం అన్ని రకాల ఆకుకూరలతో పాటు కూరగాయలకు ధరలకు కూడా రెక్కలు వచ్చేశాయి. అలాగే వంటనూనె ధరలు కాస్లీ అయిపోయాయని, ఏం కొనాలన్నా బడ్జెట్ ని చూస్తే భయమేస్తుందని బాధపడుతున్నారు. ఉల్లిగడ్డ రేటు రోజురోజుకు పెరిగిపోతుందని, త్వరలో దాని రేటు సెంచరీ కావడం ఖాయమని భావిస్తున్నారు. ఆదాయానికి మించిన ధరలు నిత్యవసర సరుకులకు పెరగడంతో తాము పస్తులు ఉండాల్సిన పరిస్థితులు తలెత్తే ఆస్కారం ఉందని అంటున్నారు. మార్కెట్లో దళారుల పెత్తనం పెరగడం వల్ల రైతులకు కూడా పెద్దగా లాభం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరలను చూస్తుంటే రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గి ద్రవ్యల్గణం ఏర్పడే ఆస్కారం ఉందని పలువురు ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.!

**ప్రజల కొనుగోలు శక్తిని పట్టించుకోండి**

రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకులు సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ఉందని, ప్రజల యొక్క కొనుగోలు శక్తిని కూడా దృష్టిలో పెట్టుకుని మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు ఉంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని కోరుతున్నారు. ఇష్టానుసారంగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోతుంటే తాము బతికి బట్ట కట్టేది ఎలా అని నిలదీస్తున్నారు. మార్కెట్లో ధరల హెచ్చుతగ్గులను నియంత్రించాల్సిన అధికార వ్యవస్థ, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రానున్న మరికొన్ని రోజుల్లో నిత్యవసర సరుకులు ధరలతో పాటు మరిన్ని వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పెట్రోల్ 120 రూపాయలకు చెరువులో ఉందని, అది కూడా పెరిగే ఆస్కారం లేకపోలేదని పేర్కొంటున్నారు. వంటగ్యాస్ ధర ఆల్రెడీ 1000 రూపాయల అయిందని, ప్రతినిత్యం నిత్యవసర సరుకులు లేనిదే సంసారం గడవదని, అలాంటి సరుకుల ధరలు అవకాశాన్నింటితే తాము ఎలా ముందుకు సాగేదని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా సామాన్యుడికి అందుబాటులో ధరలు ఉండే విధంగా చూడాలని, ద్రవ్యోల్బణం ఏర్పడకుండా కట్టడి చేయాలని మెజార్టీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



వెల్గటూర్, ఆగస్టు 24, ప్రజాకలం, ప్రతినిధి : తెలంగాణలో గల పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా, ధర్మపురి మండలం లోని కమలాపూర్ గ్రామం లో ప్రభుత్వం ద్వారా మంజూరై, నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా బాధ్యత తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చర్యలు

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాకలం) ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 17 మంది అర్జీదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదగా మాట్లాడి వారి వినతులను స్వీకరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

## ఆగస్టు 27న గ్రామ సభలు, వార్డు సభలు

### - ఎస్ఐఆర్‌పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సమీక్ష



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజాకలం) ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరుపై సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించాల్సిన గ్రామ, వార్డు సభల ఏర్పాట్లు, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్‌తో పాటు ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజాకలం) వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని విధి నిర్వహణలో శానిటేషన్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు స్వయంగా రెయిన్ కోట్లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ.. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, గౌరవ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## వెల్గటూర్ లో "ఆటో యూనియన్" సభ్యుల నిరసన



వెల్గటూర్, ఆగస్టు 24, ప్రజాకలం, ప్రతినిధి : తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర, జిల్లా ఆటో యూనియన్ నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు ఆటో రిక్షా కార్మిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు " జూపాక కుమార్" ఆధ్వర్యంలో వెల్గటూర్ మండలంలో గల ఆటో యూనియన్ సభ్యులు వారి ఆటోలను పక్కన నిలిపి సోమవారం స్వచ్ఛందంగా బందును పాటించి, నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేదని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించి, ఆటో డ్రైవర్ల కడుపులో మట్టి పోసిందని పేర్కొన్నారు. రాబోయే రోజులల్లో ఎలక్ట్రికల్ ఆటోలను రోడ్లపై తింపే కుట్రలను చేస్తున్నందున వారి డిమాండ్ల సాధనకోసం బంధును పాటిస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న డబ్బులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, మహిళలకు అందజేస్తున్న ఫ్రీ బస్ సౌకర్యాన్ని ఎత్తివేయాలని, ఎలక్ట్రిక్ ఆటోలనురోడ్ల పై తింపే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినందున ఆటోల చార్జీలు పెంచుకునే వెసలు బాటు ప్రభుత్వం కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తూ తమ డిమాండ్లను నెరవేర్చకపోతే తెలంగాణ వ్యాప్తంగా ఆందోళనలను చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ సభ్యులు సిలివేరి తిరుపతి, బిడారి శ్రీనివాస్, పోరండ్ల శేఖర్, సంఘ శ్రీనివాస్, మూగల భాను, బైరం శ్రీనివాస్, బోరే రమేష్, గాదాసు లక్ష్మణ్, అనుమాల నారాయణ, కుశనపల్లి దుర్గయ్య, పంజాల రాజేందర్, పిట్టల సంతోష్, పొన్నం వెంకటేష్, కొల్లూరి నరేందర్, బాదం సత్తయ్య, చింతకింది సత్యం, సింగం రమేష్, క్యాతం విద్యాసాగర్, వేల్పుల గంగారం, సలాది ప్రవీణ్, గడ్డం రవి, గౌరిశెట్టి భూపతి, బెత్తెపు రాజారావు, మేకల సాగర్, ఎర్ర గోకుల నరేష్, సలాది మల్లేష్, గాదాస్ రాజేశం, లక్కం ప్రశాంత్, చిప్పరి ప్రశాంత్, లక్కం శ్రీకాంత్, లక్కం చందు, బొమ్మగాని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు...

## యూరియా కోసం రైతుల తిప్పలు

### - బుకింగ్ కావడం లేదని ఆందోళన - పోడు భూముల ప్రొసిడింగ్ ఆదరంగా యూరియా ఇవ్వాలని రైతుల గోడు

రుద్రంగి, ఆగస్టు 24, (ప్రజాకలం ప్రతినిధి)

సాగు చేసిన పంటలకు యూరియా అందక రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. గత పది రోజులుగా యూరియా బుకింగ్ కోసం రైతు వేదికకు తిరుగుతున్నా ఆన్‌లైన్‌లో బుకింగ్ కావడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడు భూములకు సంబంధించిన రైతులకు యూరియా అందించకపోవడంపై వారు నిరసనకు దిగారు. గత ప్రభుత్వం జారీ చేసిన పోడు భూముల ప్రొసిడింగ్ కాపీలను రైతులు చూపిస్తూ, పట్టా భూముల రైతులకు యూరియా అందిస్తున్నప్పుడు పోడు భూముల్లో సాగు చేస్తున్న తమకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం సాగుకు అనుమతులు ఇచ్చి, ప్రొసిడింగ్‌లు అందజేసినప్పటికీ ఇప్పుడు ఎరువుల విషయంలో తమను పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. వానాకాలం సాగు సమయంలో పంటలకు అత్యవసరంగా



యూరియా అవసరమని, పది రోజులుగా బుకింగ్ కోసం ప్రయత్నించినా ఆన్‌లైన్‌లో నమోదు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. "యూరియా లేకపోతే పంటలను ఎలా కాపాడుకోవాలి..? పంటలు ఎలా పండించుకోవాలి..?" అంటూ అధికారులను ప్రశ్నించారు. పోడు భూముల ప్రొసీడింగ్‌లను ఆధారంగా తీసుకొని వెంటనే యూరియా బుకింగ్‌కు అవకాశం కల్పించి, అర్హులైన రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని ఉమ్మడి మానాల రైతులు డిమాండ్ చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - 53 ఫిర్యాదులు, వినతులు స్వీకరణ.. 30 రోజులు దాటిన 93 దరఖాస్తులు

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాకలం):

ప్రజావాణికి వచ్చే అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్నందున అధికారులు ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతి అర్జీపై సమగ్ర విచారణ చేపట్టి, సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 53 ఫిర్యాదులు, వినతులు అందినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 182 దరఖాస్తులు పెండింగ్



జిల్లా ప్రజావాణికి సంబంధించి ప్రస్తుతం 182 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 93 దరఖాస్తులు 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు జిల్లా ప్రజావాణి నివేదిక వెల్లడించింది. పెండింగ్ దరఖాస్తుల్లో జిల్లా పంచాయతీ కార్యాలయం వద్ద 28, జగిత్యాల మున్సిపాలిటీ వద్ద 23, జిల్లా ఐ, కార్డు వద్ద 17, ఎడి ఎస్ ఎల్ ఆర్ వద్ద 15, మెట్‌పల్లి మున్సిపాలిటీ వద్ద 10, కోరుట్ల మున్సిపాలిటీ వద్ద 9, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 9, డి ఆర్ డి ఎ వద్ద 9 దరఖాస్తులు ఉన్నాయి. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహితను బెదిరించి లైంగికంగా వేధించిన వ్యక్తి అరెస్ట్

### – రిమాండ్‌కు తరలింపు

కరీంనగర్ ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజాకలం)

కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని బొమ్మకల్ గ్రా మంలోని మధురానగర్‌కు చెందిన ఓ వివాహిత తన భర్త, పిల్లలతో కలిసి జీవి స్తోంది. గత ఆరు నెలలుగా సీతారాంపూర్‌కు చెందిన బై క్ మెకానిక్ మెడిదొడ్డి సాయి కుమార్‌కు ఆమె కుటుంబం తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న సాయికుమార్, సదరు వివాహితతో తర చుగా ఫోన్‌లో మాట్లాడటం, మెసేజ్‌లు చేయడం ప్రారం భించాడు. అనంతరం ఆమె భర్త ఇంట్లో లేని సమయం లో ఇంటికి వచ్చి, ఆమెను బెదిరిస్తూ తనతో మాట్లాడాలని, లేకపోతే చంపుతానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొంది. అలాగే ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ పలు మార్లు బలవంతంగా శారీర కంగా వేధించినట్లు తెలిపిం ది. ఈ విషయం తన భర్తకు తెలిస్తే ఇబ్బందులు ఎదుర వుతాయని బెదిరిస్తూ, ఆమె ను భయభ్రాంతులకు గురి చేసినట్లు ఫిర్యాదులో పే ర్కొంది. అయితే భార్య ప్రవ ర్తనపై అనుమానం వచ్చిన భర్త ఇంట్లో సీసీ కెమెరాను ఏర్పాటు చేయగా, సాయికుమార్ ఆమెను కలిసిన దృశ్యాలు రికార్డు అయ్యా యి. ఈ విషయం అనంతరం కుటుంబంలో వివాదం ఏర్ప డటంతో భర్త తన కుమారు డిని తన వద్ద ఉంచుకుని, కుమార్తెను భార్య వద్దకు పంపినట్లు తెలిపారు. అనంతరం ఆమెకు న్యాయవాది ద్వారా కోర్టు నుంచి విడా కుల నోటీసు పంపించినట్లు తెలిసింది. సాయికుమార్‌ను ఈ విషయంపై ప్రశ్నించగా, తనకు అవసరమైనప్పుడు ఆమెను ఉపయోగించుకున్నానని, ఇకపై తన వద్దకు రావద్దని, ఎక్కడైనా చెప్పు కోవచ్చని




బెదిరించినట్లు ఫి ర్యాదులో పేర్కొంది. దీంతో బాధితురాలు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆ శ్రయించి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చే సి దర్యాప్తు చేపట్టారు. ద ర్యాప్తులో భాగంగా సాక్షుల ను, బాధితురాలి భర్తను వి చారించి, సీసీ కెమెరాలో న మోదైన వీడియోను సేకరిం చారు. నిందితుడు సాయికు మార్ పరారీలో ఉండగా సోమవారం గణేశ్‌నగర్‌లోని త న బైక్ మెకానిక్ షాపు వద్ద ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి వెళ్లిసా యికుమార్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితుడిని సోమవారం కోర్టులో హాజ రుపరిచి రిమాండ్‌కు తర లించనున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు. దర్యాప్తులో భాగంగా బాధితురాలిని కరీంనగర్‌లోని భరోసా సెంటర్‌కు పంపించి, అవసరమైన సహాయం అందించడంతో పాటు వైద్య పరీక్షల నిమి త్తం ఆసుపత్రికి తరలించిన ట్లు తెలిపారు.

## జిల్లెడ గ్రామపంచాయతీలో త్రాగునీటి బోర్ పంపు పనులను ప్రారంభించిన సర్పంచ్ అయిలా శ్రీనివాస్



బెల్లంపల్లి: ఆగస్టు 24 (ప్రజాకలం ప్రతినిధి)

బెల్లంపల్లినియోజకవర్గం వేమనపల్లి మండలంలోని జిల్లెడ బీసీ కాలనిలో త్రాగు నీటి బోర్ పంపు పనులను సోమవారం సర్పంచ్ అయిలా శ్రీనివాస్ కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గడ్డం వినోద్ వెంకటస్వామి గెలిచిన 33 నెలల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు ఆర్. సంతోష్ కుమార్ సహకారంతో జిల్లెడ గ్రామపంచాయితికి 15లక్షల రూపాయలు నిధులతొ 6 త్రాగు నీటి బోర్ పంపు మోటర్లు మంజూరు అయ్యాయన్నారు. జిల్లెడ గ్రామపంచాయతీ ప్రజలకు నీటి సౌకర్యం కల్పించేందుకు సహకరించిన మాజీ జడ్పీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండల యూత్ అధ్యక్షుడు ముల్కల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నారపు శంకర్, మస్కు చంద్రశేఖర్, మస్కు రాజన్న, పోలంపల్లి సత్తయ్య, చల్ల రాజిరెడ్డి, ఆయిళ్ల రాజిరెడ్డి , 4వవార్డ్ మెంబర్ పందిళ్ళ సునీత, మస్కు లావణ్య, పోలంపల్లి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, ఆగస్టు 24, ప్రజాకలం ప్రతినిధి : మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా, ధర్మపురి మండలం లోని, నాగారం గ్రామంలో రూ. 10 లక్షల



నిధులతో నిర్మించతలపెట్టిన మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గల మహిళా సంఘాలకు ప్రత్యేక నిధులను కేటా యిస్తూ, వాటి బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలల్లో గల మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు లభించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని గుర్తు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. మహిళా సంఘ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ఇక్కడ స్థానిక మహిళా సంఘాల కార్యకలాపాలకు ఇది ఎంతగానో ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ వృద్ధురాలి మృతి కేసును ఛేదించిన పోలీసులు

### – ప్రమాద మరణంగా తేలిన అనుమానాస్పద మృతి..
### – మద్యం మత్తులో బైక్‌తో ఢీకొట్టిన నిందితుడు
### – 24 గంటల్లోనే నిందితుడి గుర్తింపు.. పల్సర్ బైక్ స్వాధీనం

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజాకలం) తిమ్మాపూర్ గ్రామంలో వృద్ధురాలి అనుమానాస్పద మృతి కేసును జగిత్యాల రూరల్ పోలీసులు ఛేదించారు. దర్యాప్తులో ఆమె ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. మద్యం మత్తులో బైక్ నడుపుతూ వృద్ధురాలిని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు కేవలం 24 గంటల్లోనే నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఇస్లాంపూర్‌కు చెందిన మొహమ్మద్ సమీ ఉద్దీన్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాదానికి ఉపయోగించిన పల్సర్ బైక్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు బహుకరణ

**-విద్యార్థులకు 170 స్టీల్ ప్లేట్లను అందజేసిన జైన రాజమౌళి-అరుణ దంపతులు**

ధర్మారం, ఆగస్టు 24 :( ప్రజా కలం ప్రతినిధి ) మండల కేంద్రం లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీల్ పెట్లు బహుకరణ ధర్మారం వాస్తవ్యులు జైన రాజమౌళి -అరుణ దంపతులు ఆధ్వర్యం లో ధర్మారం ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటున్న 170 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి అవసరమైన స్టీల్ ప్లేట్లు అందజేయడం జరిగింది. ఇలానే వారు ఇంతకు ముందు స్కూల్ డే కు కూడా ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాజమౌళి దంపతులకు పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేయడమైనది. అదే విదంగా ఇంకా ఇలాంటి సంఘాసేవ సహాయ కార్యక్రమాలు చేయాలనీ కోరనైనది. ముఖ్య అతిథిగా ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్య క్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ మల్లారెడ్డి, అరుణ, ఏ జ్యోతి, జి క్రిష్ణ జలీనా, డి సుభాషిని, ఈ శ్రీనివాస్, డి రమ్య, బి శైలజ, ఎస్ స్వప్న, విద్యార్థిని, విద్యార్థు లు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ మల్లారెడ్డి తెలిపారు.



ప్రజా కలం
మంగళవారం, ఆగస్టు 25, 2026

# యధేచ్ఛగా అక్రమ కట్టడాలు

హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి ప్రాణాలను బలిగొన్న ఘటనను మరో నిర్మాణ ప్రమాదంగా మాత్రమే చూడటం తగదు. ఇది నగరాల్లో పెరుగుతున్న అక్రమ నిర్మాణాల సంస్కృతి, బలహీనమైన పర్యవేక్షణ, నిబంధనల అమలులోని లోపాలకు నిదర్శనం. చిన్న స్థలంలో భారీ నిర్మాణం చేపట్టి, నిబంధనలను పక్కనపెట్టి, చివరకు ప్రాణాలను మూల్యంగా చెల్లించడం నగరాభివృద్ధి కాదు. ఈ ఘటనలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే.. నిర్మాణ పనులు నిలిపివేయాలని అధికారులు గతంలోనే ఆదేశించినప్పటికీ పనులు కొనసాగినట్లు సమాచారం. అధికారుల ఆదేశాలకే విలువ లేకపోతే.. నోటీసులు ఎందుకు? ఒక నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించిన తర్వాత కూడా అది కొనసాగితే, ఆ నిర్లక్ష్యానికి బాధ్యత ఎవరిది అన్న ప్రశ్న తప్పక తలెత్తుతుంది. అసలు సమస్య ఇక్కడే ఉంది. మన నగరాల్లో నిర్మాణ అనుమతుల కోసం నిబంధనలు కఠినంగానే ఉన్నాయి. ఎన్ని అంతస్తులు నిర్మించాలి, ఎంత విస్తీర్ణంలో నిర్మించాలి, సెట్‌బ్యాక్ ఎంత ఉండాలి, భవనం భద్రతా ప్రమాణాలు ఎలా ఉండాలి అనే అంశాలపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. అయినా అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయంటే నిబంధనల కొరత కాదు.. అమలు లోపమే అసలు సమస్య. సైబర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే వందలాది అనధికార నిర్మాణాలు గుర్తించినట్లు వస్తున్న సమాచారం ఈ సమస్య తీవ్రతను సూచిస్తోంది. అయితే గుర్తించడం మాత్రమే పరిష్కారం కాదు. నిర్మాణం పూర్తయిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే పునాది దశలోనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడం అత్యంత సమర్థవంతమైన మార్గం. ఒక భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత దాన్ని కూల్చడం ఖరీదైనదే కాదు.. సామాజికంగా, చట్టపరంగా కూడా సంక్లిష్టం. ఇక్కడ సాంకేతికత కీలక పాత్ర పోషించగలదు. ప్రతి నిర్మాణ అనుమతిని డిజిటల్ మ్యాప్‌తో అనుసంధానం చేసి, అనుమతించిన స్థల విస్తీర్ణం, అంతస్తుల సంఖ్య, నిర్మాణ పరిమితులను పర్యవేక్షించవచ్చు. డ్రోన్లు, ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచార వ్యవస్థలు ఉపయోగించి కొత్త నిర్మాణాలను క్రమం తప్పకుండా పరిశీలించాలి. అనుమతికి మించి అదనపు అంతస్తు నిర్మిస్తున్నా, సెట్‌బ్యాక్ ఉల్లంఘిస్తున్నా వ్యవస్థ వెంటనే హెచ్చరిక జారీ చేసేలా సాంకేతిక పరిష్కారాలు రూపొందించాలి. అలాగే నిర్మాణ అనుమతి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఒక భవనానికి అనుమతి ఉందా? ఎన్ని అంతస్తులకు అనుమతి ఉంది? నిర్మాణ సంస్థ ఎవరు? సంబంధిత అనుమతి సంఖ్య ఏమిటి? వంటి వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటే ప్రజలే మొదటి పర్యవేక్షకులుగా మారగలరు. మరో ముఖ్యమైన అంశం నిర్మాణ నాణ్యత. అనుమతి ఉన్నంత మాత్రాన భవనం సురక్షితమని కాదు. నాణ్యత లేని నిర్మాణ సామగ్రి, అనుభవం లేని కాంట్రాక్టర్లు, నిబంధనలకు విరుద్ధమైన మార్పులు, తగిన ఇంజినీరింగ్ పర్యవేక్షణ లేకపోవడం కూడా ప్రమాదాలకు దారితీయవచ్చు. అందువల్ల నిర్మాణ అనుమతితో పాటు కీలక దశల్లో నాణ్యత తనిఖీలు తప్పనిసరి కావాలి. అక్రమ నిర్మాణాల విషయంలో 'నోటీసు ఇచ్చాం' అనే జవాబు ఇక సరిపోదు. పనులు నిలిపివేయాలని ఆదేశించిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగితే వెంటనే సీజ్ చేయాలి. ప్రమాదకర నిర్మాణాలను నిపుణులతో పరిశీలించి, అవసరమైతే చట్టబద్ధ ప్రక్రియలో తొలగించాలి. అదే సమయంలో ఉల్లంఘనలను చూసీ చూడనట్లు వ్యవహరించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలి. నగరాభివృద్ధి అంటే కాంక్రీట్ భవనాల సంఖ్య పెరగడం కాదు. సురక్షితమైన భవనాలు, క్రమబద్ధమైన నిర్మాణం, పారదర్శక అనుమతులు, కఠినమైన పర్యవేక్షణ ఉన్నప్పుడే అది నిజమైన అభివృద్ధి. గచ్చిబౌలి ఘటన మరో వార్తగా మిగిలిపోతే మరో ప్రమాదం కోసం వేచి చూసినట్టే. కూలింది ఒక భవనం మాత్రమే కాదు.. నిబంధనల అమలులోని బలహీనత కూడా బయటపడింది. హైదరాబాద్ వంటి వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో ఇకనైనా నిర్మాణ అనుమతుల నుంచి భవనం పూర్తయ్యే వరకు ప్రతి దశను పర్యవేక్షించే సమగ్ర వ్యవస్థ రావాలి. ప్రమాదం జరిగిన తర్వాత శిథిలాల కింద ప్రాణాల కోసం వెతకడం కంటే.. ప్రమాదానికి దారితీసే అక్రమ నిర్మాణాన్ని పునాదిలోనే అడ్డుకోవడమే సమర్థ విధానం. కట్టడాలు కూలిన తర్వాత స్పందించే యంత్రాంగం కాదు.. అవి కూలకుండా ముందే అప్రమత్తమయ్యే వ్యవస్థే ప్రజలకు నిజమైన భరోసా.

**- హెచ్. ప్రతాప్**

# రోడ్డు ప్రమాదంలో నాలుగుకు చేరిన మృతుల సంఖ్య

## - రుద్రంగి లో విషాదఛాయలు

రుద్రంగి, ఆగస్టు 24, (ప్రజాకలం ప్రతినిధి)

గత శనివారం రాత్రి రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలో కారు అదుపు తప్పి బొల్తా కొట్టడంతో రుద్రంగి గ్రామానికి చెందిన ఆరుగురుకి తీవ్రగాయలు కాగా వేములవాడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ హసీనా, షాదుల్లా దంపతులు శనివారం రాత్రి మృతి చెందగా.. తీవ్ర గాయాలపాలైన హసీనా అనే మహిళ ఆదివారం రాత్రి మృతి చెందగా చిన్నారి రిమ్సా సొమవారం ఉదయం మృతి చెందడంతో రుద్రంగి లో తీవ్ర విచాదఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు చందుర్తి లో జరిగే వివాహ వేడులకు వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగి నలుగురు మృతి చెందడం గ్రామ ప్రజలను కలిసి వేసింది.

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- మృతులకు నివాళు అర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**

చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబం వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన రక్తసంబంధీకులు నలుగురు మృతి చెందారు. ప్రమాదంలో షాదుల్లాతో పాటు ఆయన భార్య హాసీనా, మరో హాసీనా, పదో తరగతి చదువుతున్న



చిన్నారి మృతి చెందడం బాధాకరమని విప్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు. వేములవాడ పట్టణంలోనీ ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరామర్శించి, ఓదార్చారు. మృతదేహాలకు నివాళి అర్పించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందజేస్తామని తెలిపారు.. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు ముందు, వెనుక సీట్లలో ఉన్నప్పటికీ సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. రాష్ట్ర పోలీసు శాఖ ప్రయాణికుల భద్రతపై అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించిందని తెలిపారు. ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి ఒక్కరూ తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకుని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం**

శోక సంద్రంలో మునినిగిపోయిన భాదిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తిక్ రూ. 50 వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందించి భాదితులకు అండగా నిలిచారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం చాలా భాదకరమని అన్నారు.

# జర్నలిస్ట్ నుంచి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా...

## ఏశమేని గణేశ్ కు ఘన సన్మానం



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాకలం): ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జర్నలిస్ట్ ఏశమేని గణేశ్ ను మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు డా. బూరం సంజీవ్, కార్యదర్శి మహమ్మద్ అజీమ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తోటి జర్నలిస్ట్‌గా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువచ్చిన ఏశమేని గణేశ్ ప్రస్తుతం ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.జర్నలిజం రంగంలో కొనసాగుతూనే కార్మికుల సమస్యలపై అవగాహన పెంచుకుని, వారి హక్కుల కోసం పోరాడే బాధ్యతను స్వీకరించడం అభినందనీయమన్నారు.జిల్లా అధ్యక్షుడిగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గణేశ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలు అందుకుని, తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్‌రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేశ్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, ఓంకారి శ్రీనివాస్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేశ్, సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఎండీ అభిద్, శశికుమార్, అమ్ముల ప్రవీణ్, అప్పం చిన్నారెడ్డి, తేలుకంటి గంగాధర్, అజ్మీరి గంగాధర్, రమేష్ నాయక్, మహమ్మద్ సమీర్ అలీ తదితరులు పాల్గొని ఏశమేని గణేశ్ కు అభినందనలు తెలిపారు.

# సౌది లో రుద్రంగి వాసి మృతి

రుద్రంగి, ఆగష్టు 24, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గడ్డం మోహన్ (34) అనే వ్యక్తి సౌది లో గుండే పోటుతో మరణించినట్లు మృతుని కుటుంబీకులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం సౌది వెళ్ళాడని, కూలీ పని చేస్తున్న క్రమంలో మోహన్ కు బ్రేయిన్ స్ట్రోక్, అధిక రక్తపోటు కారణంగా సౌది అరేబియాలోని రియాద్ లో ఉన్న ఆసుపత్రి లో నలుపై రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని అతని స్నేహితుల ద్వారా



తెలిసిందని వెల్లడించారు. కాగా అతని విసా గడువు ముగియడంతో జరిమానా, ప్రయాణ నిషేదం కలిగి ఉన్నాడని, ఇక్కడి నుండి డబ్బులు పంపే వరకు మృతదేహాన్ని అప్పగియ్యరని వారు తెలిపారు. దయచేసి ప్రభుత్వం చొరవ తీసుకొని మృత దేహం ఇండియా వచ్చేలా చూడాలని మృతుని బందువులు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

# మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 24 ప్రజాకలం మెట్‌పల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం లింబాద్రికి కార్మిక సంఘాల నాయకులు వినతి చేశారు. అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ అధికారిక సర్క్యులర్ ప్రకారం కార్మికుల వివరాలను ఈ పి ఎఫ్, ఈ ఎస్ ఐ పోర్టల్‌లో అప్‌డేట్ చేసి, ప్రతి కార్మికుడికి పి ఎఫ్



స్టేట్‌మెంట్లు అందించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు విధి నిర్వహణలో అవసరమైన మాస్కులు, గ్లౌజులు, నూనె, సబ్బులు, చెప్పులు అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే జీతం కోత లేకుండా సంవత్సరానికి 15 రోజుల సాధారణ సెలవులు మంజూరు చేయాలని, వారానికి ఒక రోజు వీక్లీ ఆఫ్‌తో పాటు ఏడాదికి 8 రోజుల జాతీయ పండుగ సెలవులు కల్పించాలని కోరారు. కార్మికుల హక్కులు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, మెట్‌పల్లి కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, మధురమ్మ, నరసయ్య, పోస లక్ష్మి, కౌన్సిలర్లు అజీమ్, అజయ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లి ఎంపీపీ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం

## - 7 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో దొండ కృపాకర్

ఎండపల్లి, ఆగస్టు 24 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ సోమవారం రోజున ప్రజావాణి స్వీకరణ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దొండ కృపాకర్ ఆధ్వర్యం లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన 07 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అధికారులు అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సంబంధిత అధికారులను ఆదేశించారు.పలు శాఖలు 15 మంది అధికారులు హాజరయ్యారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దొండ కృపాకర్, తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, సహాయక పంచాయతీ రాజ్ ఏఈ పీ రాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి కమాల్ల మహేష్, వెటర్నరీ అసి స్టెంట్ సర్జన్ ఎల్ ఎస్ ఏ కాజా ఫైవద్దిన్, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, వైద్య అధికారి పి హెచ్ సి రమ్యవల్లి ఎం పి హెచ్ ఎస్, శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ అంగన్ వాడి యం ఆండాలు, ఎస్సీ సంక్షేమ శాఖ. సుంచు మధుకర్ ఎస్ సి డి ఓ, మండల హౌసింగ్ అధికారి ఏ ఈ ఎస్ గౌతమి, సహాయ ఇంజనీర్ ఇరిగేషన్ ఎఈ వి సప్న, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ / రెంజ్ ఆఫీసర్ ఇస్లావత్ నరేష్, విద్యుత్ శాఖ సహాయ




ఇంజనీర్ ఏ ఈ బండి సమ్మయ్య కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ కె రాజేశ్వరి, ఆర్ డబ్ల్యూ ఎస్ సహాయ ఇంజనీర్, ఎం బి గ్రిడ్ జి స్తేఫీన్ (హేల్పర్) ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఏడు మండల ప్రజా పరిషత్ 2, తహశీల్దార్ -2, ఇరిగేషన్ శాఖ -1, మండల వ్యవ సాయ శాఖ అధికారి -1, జిల్లా సహకార శాఖాధికారి డి సి ఓ-1, ప్రజా సమ స్యలను వెంటనే పరిష్క రించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో దొండ ప్రభాకర్ తెలిపారు.

# మెట్‌పల్లి లో వన మహోత్సవం..

## ఇంటింటికీ మొక్కల పంపిణీ ప్రారంభం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజాకలం) పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణాన్ని హరితమయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే హరిత మెట్‌పల్లి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బందితో పాటు మహిళలు, పట్టణ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు.



## జగ్గాసాగర్‌లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మెట్ పల్లి రూరల్, ఆగస్టు 24;( ప్రజా కలం ): మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ఆహార భద్రతా కార్డుల (స్మార్ట్ రేషన్ కార్డుల) నూతన విడుదల కార్యక్రమాన్ని సర్పంచ్ పుల్ల సాయగౌడ్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శి మమత, జి పి ఒ లస్మయ్య, వార్డ్ మెంబర్ సుంచుకల సురేష్, రేషన్ షాప్ డీలర్లు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని, లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు నిత్యావసర ధాన్యం, ఇతర ఆహార భద్రతా ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అజెండాలో భాగమని, స్మార్ట్ కార్డుల వినియోగంతో మోసాలు తగ్గి, నిజమైన అర్హులకే ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, డీలర్లు మరియు సిబ్బంది కలిసి, లబ్ధిదారులకు కార్డుల వినియోగ విధానం, బయోమెట్రిక్,ఒ టీ పి ఆధారిత ధృవీకరణ, మరియు ఏదైనా సమస్యలు ఎదురైతే ఎక్కడ ఫిర్యాదు చేయాలో వివరించారు. గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని, ప్రతి ఒక్కరూ తమ కార్డులను సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు.

## చౌలమద్ది గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మెట్ పల్లి రూరల్, ఆగస్టు 24;( ప్రజా కలం ): మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కనుక భారతి రాజం, ఉప సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్డుల వివరాలను లబ్ధిదారులు సరిచూసుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండయ్య, రేగుంట రాజు, కరబార్ వాసాల రాములు, రేషన్ డీలర్ సువర్ణ, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## చట్టబద్ధమైన హక్కులను కల్పించిన మహనీయుడు అంబేద్కర్

### - తహసీల్దార్ మహమ్మద్ మజీద్



గొల్లపల్లి ఆగస్టు 24 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ మహమ్మద్ మజీద్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మజీద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఒక గొప్ప మేధావిగా వారు మన భారత ప్రజలకు చట్టబద్ధమైన సర్వ హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని వారిని స్మరించుకోవడంలో నన్ను భాగస్వామినీ చేసినందుకు ఎంత సంతోషంగా ఉందని అన్నారు. అంబేద్కర్ నామస్మరణ కమిటీ సభ్యులు గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ.ఎం.సి మాజీ చైర్మన్ కాంపల్లి హన్మండ్లు,బీసీ బిసి సంఘం నాయకులు పుప్పాల మహిపాల్, సాతల్ల లక్ష్మణ్, సిరికొండ తిరుపతి, వేల్పుల రాజేష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్, పాత్రికేయులు చౌటపెల్లి తిరుపతి,వార్డు సభ్యులు సంగేమ్ కళ్యాణ్, సిరికొండ తిరుపతి,బోనగిరి రవి, బోనగిరి రాజు, మద్దూరి నవీన్,సిరికొండ ఎల్లయ్య,తుడుం దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు చూపించాలి

### ఆర్డీవోను కలిసిన కోనరావుపేట గ్రామ లబ్ధిదారులు

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 24(ప్రజాకలం): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కోనరావుపేట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సోమవారం మెట్‌పల్లి ఆర్డీవోను కలిసి తమ సమస్యను విన్నవించారు. 2009లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో గత మూడు సంవత్సరాల క్రితం లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, ఇప్పటివరకు లబ్ధిదారులకు స్థలాలను చూపించలేదని తెలిపారు. తమకు కేటాయించిన స్థలాలను వీలైనంత త్వరగా చూపించి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు మార్గం సుగమం చేయాలని లబ్ధిదారులు ఆర్డీవోను కోరారు. దీనిపై స్పందించిన ఆర్డీవో సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి, లబ్ధిదారులకు స్థలాలు చూపించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థలాలను త్వరగా చూపిస్తే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందే అవకాశం ఉంటుందని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి, ఉప సర్పంచ్ జక్కని పరంధాములు, గ్రామ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

### - బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి

### - రాజీవ్ రహదారిపై బీజేపీ భారీ రాస్తారోకో

పెద్దపల్లి,ఆగస్టు 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం కొనసాగుతోందని,పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి,జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రామచందరరావు తలపెట్టిన 48 గంటల నిరాహారదీక్షకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఈ పరిణామంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తగా,జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. విద్యార్థుల హక్కుల కోసం రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే కుప్పకూలుతుందని హెచ్చరించారు. ఇంజినీరింగ్ విద్యార్థులనుద్దేశించి చేసిన వ్యాఖ్యలు దురహంకారానికి పరాకాష్ట అని దుయ్యబట్టడంతో పాటు, జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సంధ్యారాణి స్పష్టం చేశారు. ఈ రాస్తారోకో కారణంగా రాజీవ్ రహదారిపై ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్,సౌదరి మహేందర్ యాదవ్,కాసగోని నిర్మల,బెజ్జంకి దిలీప్ కుమార్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి,శివంగారి సతీష్,భూతగడ్డ రాజకుమార్,రామగిరి అఖిల్,పెంజర్ల రాకేష్ యాదవ్,వేల్పుల రమేష్,కారెంగుల శ్రీనివాస్,బీజేవైఎం మండల అధ్యక్షులు రెండ్ల వేణు,తీగల అశోక్,కొల్లూరి సంతోష్,గుడ్ల సతీష్, రాజేందర్ రెడ్డి,ఉమేష్,పెంచాల సంతోష్, దాత రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భద్రతే లక్ష్యం

### ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్

### డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేత - రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన





సుల్తానాబాద్,ఆగస్టు24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న డ్రైవర్లకు యూనిఫామ్‌లను అందజేయడంతో పాటు రహదారి భద్రత,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ కార్యక్రమంలో పాల్గొని డ్రైవర్లకు యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అన్నారు. పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేలా డ్రైవర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో రహదారి పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని,ముఖ్యంగా పాఠశాల వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితిని మించకుండా వాహనాలను నడపాలని,విద్యార్థులు ఎక్కే సమయంలో,దిగే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. వాహనాల్లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, వాహనాల పరిస్థితిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. రహదారిపై ఇతర వాహనదారులు, పాదచారులు, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల విద్యతో పాటు వారి భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల బస్సుల్లో విద్యార్థుల ప్రయాణం సురక్షితంగా ఉండేలా డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సూచనలు,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం వల్ల పాఠశాల వాహన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవా భావం పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు,తల్లిదండ్రులతో మర్యాదగా వ్యవహరిస్తూ పాఠశాల ప్రతిష్ఠకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే వర్షాలు,రద్దీ ప్రాంతాలు,పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను మరింత జాగ్రత్తగా నడపాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల యాజమాన్యం,డ్రైవర్లు,తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చైర్మన్,ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత మేనేజర్ శివ,పాఠశాల సిబ్బంది,డ్రైవర్లు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి: ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్

### వార్షిక తనిఖీల్లో కోడిమ్యాల పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల్ ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజాకలం)

పోలీస్ శాఖలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించడం, నేరాల నియంత్రణ, నేరాల ఛేదన, కేసుల దర్యాప్తు నాణ్యత, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ కోడిమ్యాల పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు విధానం, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేసి, నాణ్యమైన విచారణతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులు, సిబ్బంది విధుల కేటాయింపు, కార్యాలయ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ సిబ్బంది నీట్ టర్న్‌అవుట్‌తో యూనిఫాం ధరించాలని, క్రమశిక్షణ, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. డయల్-112కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి, సంఘటనా స్థలానికి అత్యంత వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, వారిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని ఎస్పీ తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణకు కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, మోసగాళ్లు అనుసరిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలను నిరంతరం చైతన్యపరుస్తూ అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ రాజ్ కుమార్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై నరేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీ-సర్వే పూర్తి చేయాలి

### రోజుకు 30 ఎకరాల లక్ష్యం తప్పనిసరి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ఆగస్టు 24:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి దశలో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములుతో కలిసి ఆయన భూముల రీ-సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సర్వే బృందం రోజుకు కనీసం 30 ఎకరాల లక్ష్యంతో పనిచేయాలని స్పష్టం చేశారు. భూ వివాదాలతో సంబంధం లేకుండా 100 శాతం భూముల రీ-సర్వే నిర్వహించి, వివాదాస్పద భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయవద్దని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఎకరాకు రూ.60 చొప్పున 15 రోజుల్లోగా చెల్లింపులు జరుగుతాయని,విధులకు రాణి 13 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో జీపీఓ,లైసెన్స్‌డ్ సర్వేయర్,రెవెన్యూ సిబ్బంది ఉండేలా చూసి,గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రతిరోజూ సర్వే డేటాను ఆన్‌లైన్‌లో సింక్రనైజ్ చేయాలని,లక్ష్యాలను పూర్తి చేయని సిబ్బందికి పదోన్నతులు ఉండవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అధికారులు,తహసీల్దార్లు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### - అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



పెద్దపల్లి,ఆగస్టు 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఏ.ఫాతిమా తాము 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని తమకు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గేటు గ్రామానికి చెందిన ధర్మపురి శిరీష తాను ఏఎన్ఎం పూర్తి చేశానని తనకు కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారది కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల బాపు సర్వేనెంబర్ 119 సర్వే నెంబరు లోగల రెండు ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు తీసుకోగా ముత్తారం తహసిల్దార్ కు రాస్తూ విచారణ చేసి రిపోర్ట్ సమర్పించ వలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. పెద్దపెల్లి మండలం బండారి కుంట గ్రామానికి చెందిన నేరెళ్ల లత వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ నూతన అర్హత మేరకు నూతన పెన్షన్ మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ బి.ప్రకాష్,సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### రూ.1.63 లక్షల నగదు, 52 పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, ఆగస్టు 24(ప్రజా కలం): కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 23న రాత్రి సుమారు 8:45 గంటలకు గుమ్లాపూర్ గ్రామంలోని ఓ ఇంట్లో పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో కోరుట్ల పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి. శ్యామ్‌రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి పందెంగా ఉపయోగిస్తున్న రూ. 1,63,100 నగదు, 52 పేక ముక్కలు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను పంచనామా ద్వారా నమోదు చేశారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై గేమింగ్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. డబ్బులు పందెంగా పెట్టి పేకాట, జూదం వంటిచట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోరుట్ల ఎస్ ఐ శ్యాం రాజ్ హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తమ పరిసరాల్లో పేకాట లేదా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## సెలవులు, రెండో శనివారం రోజుల్లో తరగతులు నిర్వహించరాదు..

జగిత్యాల్ ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజాకలం)జిల్లాలోని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు సెలవు రోజులు, రెండో శనివారం రోజుల్లో తరగతులు నిర్వహించరాదని జిల్లా విద్యాశాఖాధికారి రాము స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి సెలవు రోజులు, రెండో శనివారం రోజుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఈఓ రాము హెచ్చరించారు. సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను గుర్తించి, వాటిపై తగిన చర్యలు తీసుకున్న అనంతరం వివరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి నివేదించాలని మండల విద్యాశాఖ అధికారులకు డీఈఓ సూచించారు.

# 27న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వార్డు సభలు

**రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం – ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం: కలెక్టర్ కోయ శ్రీహర్ష – ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై అధికారులతో సమీక్ష**

పెద్దపల్లి,ఆగస్టు 24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో లిగ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో,పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు.సంబంధిత బీఎల్ఓలు,చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ సభలు,వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.సభల వద్ద ఫారం-6, ఫారం-7,ఫారం-8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.గ్రామ సభ,వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. అక్టోబర్ 01-2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం,అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలని అన్నారు.అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి,అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మ్యాపింగ్ కాని,అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు.ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం,సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.నోటీసు జారీ చేసిన తేదీకి,విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు.నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు.విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.గ్రామ సభలు,వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసి, సభల ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు.




జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇంకా సుమారు 10 వేల నోటీసులు జనరేట్ చేయాల్సి ఉందని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు,వార్డు సభలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనాల్లో,పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో సభలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,డ్రాఫ్ట్ ఓటరు జాబితాకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ఐఆర్ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా, క్లెయిమ్‌లు,అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై వివరించినట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా,పకడ్బందీగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య,ఈ సెక్షన్ సూపరింటెంట్ విజయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

### 5 చోరీ కేసులను ఛేదించిన టౌన్ పోలీసులు

జగిత్యాల ప్రతినిధి ఆఆగస్టు 24(ప్రజా కలం): జగిత్యాల పట్టణ పోలీసులు అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసి ఐదు చోరీ కేసులను ఛేదించారు. మెట్పల్లి వాసి షేక్




నలీమ్ అలియాస్ ఉస్మాన్‌ను విద్యానగర్ బైపాస్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు ఐదు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. నిందితుడి నుంచి 23 గ్రాముల బంగారు నగలు, 50 గ్రాముల వెండి, మువ్వల హారంతో పాటు చోరీకి గురైన ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కరుణాకర్ వెల్లడించారు. కేసుల దర్యాప్తులో టౌన్ పోలీసుల బృందం కీలకంగా వ్యవహరించినట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు



(వరంగల్/ పర్వతగిరి) ఆగస్టు 24, ప్రజాకలం : పర్వతగిరి మండల పరిధిలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల తహశీల్దార్ కార్యాలయం లో గణాంకాధికారిగా పనిచేస్తున్న శ్రావణ్ కుమార్(మాజీ ప్యాక్స్ డైరెక్టర్ కీ.శే. మేడిశెట్టి ప్రభాకర్ కుమారుడు) వివాహ రిషిప్షన్ లో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖ సంతోషాలతో వర్థిల్లాలని రాములు దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ సభ్యులు మహమ్మద్ సర్వర్, పర్వతగిరి మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్దన్, వడ్లకొండ మాజీ ఉపసర్పంచ్ పరమేశ్వర్ రావు, వడ్లకొండ డీలర్ గోపాల్ రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ బెటాలియన్ కమాండెంట్‌ను కలిసిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు




హనుమకొండ ఆగస్టు 24 ప్రజా కలం ప్రతినిధి రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు 4వ బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.సత్య శ్రీనివాస్ రావు ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కమాండెంట్‌కు పుష్పగుచ్ఛం అందించి,శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమం,వారి సమస్యల పరిష్కారం మరియు బెటాలియన్ పరిధిలో రిటైర్డ్ సిబ్బందికి అందించాల్సిన సహాయ సహకారాలపై సానుకూలంగా చర్చించారు.శాంతిభద్రతల పరిరక్షణలో రిటైర్డ్ అధికారుల అనుభవాన్ని మరియు సేవలను కమాండెంట్ ఈ సందర్భంగా కొనియాడారు.అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి తమ వంతు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని కమాండెంట్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రంగరాజు ప్రకాష్,వైస్ ప్రెసిడెంట్ ఎమ్.లక్ష్మయ్య, జనరల్ సెక్రటరీ ఈ.జోగిరెడ్డి,ఆర్గనైజషన్ సెక్రటరీస్ జి.కుమారస్వామి,కె.మురుగన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజేశ్వర్ రావు మరియు ఆర్ఐ కార్తీక్ పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యం

### – ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌తో వన్ టు వన్

హనుమకొండ ఆగస్టు 24 ప్రజా కలం ప్రతినిధి ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ గారితో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, భువనగిరి SIR-1 కోఆర్డినేటర్



ఇ.వి. శ్రీనివాస్ రావు వన్ టు వన్ సమావేశంలో SIR-1 ఫీడ్‌బ్యాక్‌తో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణం, క్షేత్రస్థాయి పరిస్థితులు, కార్యకర్తల సమన్వయం, పార్టీ కార్యక్రమాల అమలు మరియు భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భువనగిరి శాసనసభ నియోజకవర్గం SIR-1 కోఆర్డినేటర్‌గా క్షేత్రస్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలు, ఎదురైన పరిస్థితులు, కార్యకర్తలతో సమన్వయం మరియు ప్రజల నుంచి లభించిన ఫీడ్‌బ్యాక్‌ను ఇ.వి. శ్రీనివాస్ రావు ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ వివరించారు.ఈ సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ,క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం కల్పించడం,కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత పెంపొందించడం,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై సానుకూలంగా అభిప్రాయాలు పంచుకున్నారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసి, క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతూ,కార్యకర్తల భాగస్వామ్యంతో ప్రజలకు మరింత చేరువయ్యేలా భవిష్యత్ కార్యాచరణను కొనసాగించాలన్నారు.

## సర్పంచుల ఫోరమ్ సారథిగా కుల్లా పావని

### సర్పంచుల సమస్యల పరిష్కారమే లక్ష్యం – మండల సర్పంచుల ఆకాంక్ష



ఆగస్టు 24, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ / వర్ధన్నపేట)

వర్ధన్నపేట మండల సర్పంచుల ఫోరమ్‌కు నూతన సారథి నియమితులయ్యారు. వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ కుల్లా పావని యాకాంతంను మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలిగా నియమించినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న తెలిపారు. ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు పావనిని అధ్యక్షురాలిగా నియమించినట్లు పేర్కొన్నారు.

అభినందనల వెల్లువ... నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న కుల్లా పావనికి కాంగ్రెస్ నాయకులు, మండలంలోని సర్పంచులు అభినందనలు తెలిపారు. సర్పంచుల సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని కోరారు.

ఫోరమ్ బలోపేతానికి కృషి చేయాలి

మండలంలోని సర్పంచులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఫోరమ్‌ను మరింత బలోపేతం చేయాలని సర్పంచులు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇంటికి తప్పుడు ధ్రువపత్రాలా..?

### - గ్రామపంచాయతీ కార్యదర్శిపై మండల ప్రజావాణిలో ఫిర్యాదు




(వరంగల్/పర్వతగిరి) ఆగస్టు 24, ప్రజాకలం ప్రతినిధి:

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన నాగుల రాజు, తండ్రి వీరస్వామికి సంబంధించిన ఇంటి నంబర్ 3-112ను నూతనంగా నిర్మించిన మరో ఇంటికి ఉపయోగించి, గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతి లేని ఇంటి రిజిస్ట్రేషన్‌కు తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేసినట్లు ఆరోపిస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శి సల్లూరి రఘుపై మండల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. నిర్మాణానికి పంచాయతీ అనుమతి లేకపోయినప్పటికీ పాత ఇంటి నంబర్‌ను నూతన నిర్మాణానికి వర్తింపజేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సహకరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కార్యదర్శి పాత్రపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఇంటి నంబర్ 3-112కు సంబంధించిన పంచాయతీ రికార్డులు, నిర్మాణ అనుమతులు, పన్ను వివరాలు, జారీ చేసిన ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్‌కు సమర్పించిన పత్రాలను పూర్తిగా పరిశీలించాలని అధికారులను కోరారు. అనుమతి లేని నిర్మాణానికి తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేసినట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాగుల రాజు డిమాండ్ చేశారు.

## నేడు వన మహోత్సవం కార్యక్రమం చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 24:

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ననుసరించి నేడు మంగళవారం (ఆగస్టు 25)న జిల్లావ్యాప్తంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో జిల్లాలో సామూహికంగా మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. మండల, నియోజకవర్గ స్థాయిలోనూ విస్తృతంగా మొక్కలు నాటాలని, ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమాలకు ఆహ్వానించాలని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అన్ని శాఖలు తమ పరిధిలో క్షేత్రస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాల విజయవంతానికి అన్ని




శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో ప్రతి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వివరాలను జిల్లా స్థాయికి అందించాలని సూచించారు. కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

### మంగళవారం (నేడు) మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టాలి: రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నిర్మల్ ఆగస్టు 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి) వన మహోత్సవం కింద నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు నాటిన మొక్కలు, ఇంకా నాటాల్సిన మొక్కలు, నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రస్తుతం అనుకూలమైన వర్షాలు కురుస్తున్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రేపు(మంగళవారం)




అన్ని జిల్లాల్లో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించి, వన మహోత్సవం లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు, ఇతర అనువైన ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. నాటిన ప్రతి మొక్కకు రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు, తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం చేపట్టనున్న వన మహోత్సవం మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు నిర్దేశించిన వన మహోత్సవం లక్ష్యంలో మిగిలిన మొక్కల నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు.అటవీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నాటిన మొక్కల సంరక్షణకు అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ఆరో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### విద్యార్థినులకు స్వచ్ఛమైన మంచినీటి సదుపాయం – మాట నిలబెట్టుకున్న భోస్లే మోహన్ రావు పటేల్

తానూర్, ఆగస్టు 24(ప్రజా కలం): తానూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన నూతన ఆరో వాటర్ ప్లాంట్‌ను సోమవారం వైభవంగా ప్రారంభించారు, మోహన్ రావు ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను స్థానిక సర్పంచ్ సుగంధ బాయి పటేల్‌తో కలిసి భోస్లే మోహన్ రావు పటేల్ ప్రారంభోత్సవం చేశారు, గతంలో కేజీవీబీలో పరీక్షల ప్యాడ్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన సమయంలో, అక్కడ వాటర్ ప్లాంట్ పాడైపోయి విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులను గమనించి, త్వరలోనే నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తామని మోహన్ రావు పటేల్ మాట ఇచ్చారు, ఇచ్చిన మాట ప్రకారం స్వంత ఖర్చులతో ఈ నీటి ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అలేఖ్య,సీనియర్ నాయకులు శివాజీ పటేల్, సర్పంచ్ రవీందర్ పటేల్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు పటేల్, నాయకులు జ్ఞానేశ్వర్, రమేష్ పటేల్, హనుమంత్ పటేల్,





నాగేందర్ పటేల్,జ్ఞానేశ్వర్ పోశెట్టిలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బేల్ తరోడ లో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



తానూర్, ఆగస్టు 24(ప్రజా కలం): మండలంలోని బేల్ తరోడ గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతన కమిటీ అధ్యక్షుడిగా దమ్మన్ దమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా ధర్మపురి మాదయ్య, కోశాధికారిగా పి.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు, సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన నాయకులు పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

### - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ఆగస్టు 24 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిశోర్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

### - ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నిర్మల్ ఆగస్టు 24 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) అర్హులైన వారందరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ తెలియజేశారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో 73 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక ఇబ్బందులు పడ్డారని, ముథోల్ నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం రెండో విడతలో మరో 2500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గ్రామాల్లో రేకుల షెడ్లు,గుడిసెలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ప్రస్తుతం వారికి ఇండ్లు మంజూరు అవుతాయని చెప్పారు. ఎల్ టూ లిస్టులో ఉన్నవారిని ఎల్ వన్ లోకి మార్చుకోవచ్చని పంచాయతీ కార్యదర్శికి తమ వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రతి పేద వాడు ఇల్లు నిర్మించుకునేలా తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇందిరమ్మ ఇండ్లు మంజులవుతున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్వత్ సర్పంచ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ పరామర్శ

తానూర్, ఆగస్టు 24(ప్రజా కలం): మండలంలోని ఎల్వత్ గ్రామ సర్పంచ్ సంతోష్ పాటిల్ తండ్రి మురళీధర్ పాటిల్ కదం (నానా) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు,విషయం తెలుసుకున్న ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ మంగళవారం వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు,మురళీధర్ పాటిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, మనోధైర్యం కోల్పోవద్దు, మీకు ఏ సహాయం కావాలన్నా ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని భరోసానిచ్చారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్రే, శ్యామ్ రావు, భోజరాం,పార్టీ మండల అధ్యక్షుడు పుండ్లిక్, చంద్రకాంత్, సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.



### పోరాట ఫలితంగానే ఆటో డ్రైవర్ కార్మికుల

# డిమాండ్లపై ప్రభుత్వ హామీ

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్

నాగర్‌కర్నూల్ ఆగస్టు 24 (ప్రజా కలం ): ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొనసాగిన పోరాటం ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి 13 డిమాండ్లను పరిష్కరిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. “పోరాడితే పోయేది ఏమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప” అనే నినాదంతోనే ఆటో డ్రైవర్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 24న ఆటోల బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఆగస్టు 23 రాత్రి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా 13 డిమాండ్లను పరిష్కరిస్తామని ప్రభుత్వం లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో ఆటో డ్రైవర్లు సమ్మె, బంద్‌ను విరమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ.. ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ముందుండి పోరాటం చేసిందన్నారు. 1920 నుంచి 2026 వరకు కార్మికులు, కర్షకులు, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఇటీవల గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందేలా, ఎన్‌హెచ్‌ఎం, మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవులు, నెలసరి సెలవులు, క్యాజువల్ సెలవుల సాధనలోనూ ఏఐటీయూసీ పోరాటాలు




ఫలించాయని తెలిపారు. ప్రస్తుతం ఆటో రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం, 50 సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు పింఛన్ అందించడం తదితర డిమాండ్లపై ప్రభుత్వం హామీ ఇవ్వడం ఏఐటీయూసీ, జేఏసీ, ఆటో డ్రైవర్ కార్మికుల విజయంగా భావించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కార్మికుల పక్షాన నిరంతరం నిలబడేది ఏఐటీయూసీ మాత్రం మేనని ఆయన పేర్కొన్నారు శాసనసభ శాసనమండలిలో కార్మికులు బడుగు బలహీన వర్గాల సమస్యలపై కమ్యూనిస్టుల నాయకులు తమ గలం వినిపిస్తారని అన్నారు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు ఎమ్మెల్సీ నెల కంటి సత్యం కార్మికుల సమస్యలను చట్టసభల్లో వినిపిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు ఏఐటీయూసీ మన ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి రజాక్ ఆటో డ్రైవర్లు భీమయ్య నిరంజన్ బాలస్వామి సర్దార్ కిడ్స్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను పరిశీలించి వెంటనే చర్యలు చేపట్టాలి

- ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ముందస్తు అనుమతి లేకుండా ప్రజావాణి కి గైర్హాజరైన 7 గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ
- ప్రజావాణిలో 89 పిర్యాదుల స్వీకరణ



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 24:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా ప్రజావాణి కి గైర్హాజరైన 7 గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు షోకాజ్ తర్వాత గైర్హాజరైతే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు అధికారులకు సమర్పించారు. ప్రజావాణిలో 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా.**

ప్రజావాణి అనంతరం, అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తామాట్లాడుతూ, ప్రజావాణికి అన్ని.శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి అని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వ పరంగా, జిల్లా స్థాయిలో అత్యంత ముఖ్యమైన కార్యక్రమమని, అత్యవసర పరిస్థితులు మినహా ఏ శాఖకు చెందిన అధికారి కూడా ప్రజావాణికి గైర్హాజరు కావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అధికారిక సెలవులో ఉన్నవారు లేదా ముందస్తుగా స్పష్టమైన అనుమతి పొందినవారు మాత్రమే మినహాయింపుకు అర్హులని తెలిపారు. ఇకపై ప్రజావాణికి గైర్హాజరయ్యే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఖుష్బూ గుప్తా హెచ్చరించారు. కార్యక్రమంలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జెడ్. పి . సి.ఈ.ఓ ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 24:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 162 మందికి ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కానీ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే కాకుండా, రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని, అందులో భాగంగా లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీతో పాటుగా నవంబర్ నుంచి రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించే కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని గుర్తు చేస్తూ, మన రాష్ట్రంలో అమలు చేస్తున్నా ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. అర్హత ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ జీరో విద్యుత్ బిల్లుల సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ



ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు సొంతంగా ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఇప్పటికే సుమారు 1,400 ఇళ్ల మంజూరు ప్రక్రియ పూర్తయిందని, రాబోయే రోజుల్లో మరో 700 ఇళ్లను మంజూరు చేయనున్నామని చెప్పారు.

వచ్చే ఏడాది కూడా మరింత మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, పేదలు మరియు సామాన్య ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలు ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, రాములు యాదవ్, అజ్మత్ అలి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ హక్, లీడర్ రఘు, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర రిజర్వాయర్ డిజైన్లు మార్చాలి

- బలవంతపు భూసేకరణను వెంటనే నిలిపివేయాలి
- బల్మూరులో అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా సిపిఎం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘంల ఆధ్వర్యంలో రాస్తారోకో

నాగర్‌కర్నూల్ ఆగస్టు 24 ప్రజా కలం ( ప్రతినిధి ): అక్రమ అరెస్టులను ఖండిస్తూ బల్మూరు ఉమామహేశ్వర రిజర్వాయర్ డిజైన్లను మార్చాలని రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేయడాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లాలోని బల్మూరు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ రాస్తారోకో ను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదించిన డిజైన్ల వల్ల రైతులు, వ్యవసాయ కార్మికులు, స్థానిక ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని రిజర్వాయర్ డిజైన్లను పునఃపరిశీలించి ప్రజలకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుల అంగీకారం లేకుండా బలవంతపు భూసేకరణకు పాల్పడటం సరికాదని తమ భూములను కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం, పునరావాసం, పునరావాస ప్యాకేజీ తదితర అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యలను తెలియజేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం, నిర్బంధించడం వంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని, రైతులు, ప్రజా సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి రిజర్వాయర్ డిజైన్లు, భూసేకరణపై సమగ్రంగా చర్చించాలని నాయకులు కోరారు. ప్రజల ప్రయోజనాలను విస్మరించి ముందుకు వెళితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేష్ జిల్లా కార్యదర్శి నరసింహ సహాయ కార్యదర్శి నాగరాజు సిఐటియు జిల్లా నాయకులు బి రాములు సిపిఎం మండల నాయకులు ఆంజనేయులు శ్రావణ్ కుమార్ కృష్ణయ్య బాలరాజ్ బాబర్ తదితరులు పాల్గొన్నారు

## సారంపల్లి మల్లారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

### - సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు




నాగర్‌కర్నూల్ ఆగస్టు 24 (ప్రజా కలం ): తెలంగాణ సాయుధ పోరాట నాయకులు రైతు ఉద్యమాల రథసారథి సీపీఎం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మృతి దేశ వామపక్ష ఉద్యమాలకు రైతాంగ పోరాటాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. సోమవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతుల పక్షాన సారంపల్లి మల్లారెడ్డి అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నదీజలాలపై సమగ్ర అవగాహన కలిగి ఉన్న మల్లారెడ్డి సాగునీటి ప్రాజెక్టులు నదీజలాల వినియోగంపై అనేక విలువైన రచనలు చేశారని తెలిపారు. ఆయన రచించిన పుస్తకాలు ప్రాజెక్టుల నిర్మాణం, నదీజలాల అంశాలపై ప్రభుత్వాలకు సైతం ఆధారంగా నిలిచాయని పేర్కొన్నారు. అలాంటి మేధావి, ప్రజా ఉద్యమ నాయకుడిని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు సంఘంలో అఖిల భారత స్థాయి నాయకుడిగా బాధ్యతలు నిర్వహించిన సారంపల్లి మల్లారెడ్డి దేశవ్యాప్తంగా అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. రైతుల హక్కులు సాగునీరు విద్యుత్ తదితర సమస్యలపై ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు.సారంపల్లి మల్లారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు మార్క్సిస్టు పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుంపెల్లి అశోక్ అంతటి కాశన్న నాగపూర్ మధు సభ్యులు శివరాం మనోహర్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో గ్రామ/వార్డు సభలు నిర్వహించాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగస్టు 24:ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 వ తేదీన గ్రామ/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు,ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ




సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితా, ఎ.ఎస్.డి.(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణ సమయంలో బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం-6, 7, 8 అందుబాటులో ఉండాలి మరియు స్వీకరించాలి , ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నోట్ చేసుకోవాలని తెలిపారు. అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించిన వివరాలు బూత్ స్థాయి అధికారుల ద్వారా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీస్ జనరేషన్ పూర్తి అయినది అని తెలిపారు మరియు ఈ వారం లోపు నోటీస్ లో ఉన్న ఓటర్ లకు పంచుతారని తెలిపారు. 27వ తేదీన జిల్లాలలో గ్రామ/వార్డు సభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు మధుసూదన్ నాయక్,హరిప్రియ ,=ఙూ నవీన్ లు పాల్గొన్నారు

## రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు



నిర్మల్,ఆగస్టు 24 (ప్రజా కలం ప్రతినిధి): పన్ను తగ్గించేందుకు లంచం డిమాండ్ చేసిన వాణిజ్య పన్నుల శాఖ (కమర్షియల్ టాక్స్) అధికారులను సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు, ఏసీబీ డిఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం... నిర్మల్ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో డిసిటిఓగా విధులు నిర్వహిస్తున్న గోదావరి, సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయికృష్ణ ఓ వ్యాపారికి సంబంధించి చెల్లించాల్సిన టాక్స్ కంటే తక్కువ నమోదు చేయిస్తామని చెప్పి రూ. లక్ష లంచం డిమాండ్ చేశారు.
లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం సోమవారం బాధితుడి నుంచి రూ.50 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి గోదావరి, సాయికృష్ణలను పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టుకు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు.

## జూరాలకు తగ్గిన వరద.. మూసివేసిన ప్రాజెక్టు గేట్లు



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 24, ప్రజా కలం:జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 14,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు గేట్లను అధికారులు మూసివేశారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో 9.657 టీఎంసీల నీటి నిల్వ ఉంది. దిగువకు 11,191 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల పవర్‌హౌస్‌లో ఒక యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. ప్రాజెక్టులో నీటి నిల్వ, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో పరిస్థితులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వివరాలను ప్రాజెక్టు అధికారి సుదర్శన్ యాదవ్ వెల్లడించారు.

## ఎల్కూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలతో పనులకు శ్రీకారం



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 24, ప్రజా కలం: గద్వాల మండలం ఎల్కూర్ గ్రామంలో కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుభావతి ఆధ్వర్యంలో మార్కింగ్ చేపట్టారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇళ్ల స్థలాలను పరిశీలించి మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ కేసును ఛేదించిన కూసుమంచి పోలీసులు

పాలేరు ఆగష్టు 24( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని బండమీది తండాలో ఇంట్లో జరిగిన బంగారం చోరీ కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించారు. కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య బండమీది తండాకు చెందిన భూక్య మంగ్య ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటనలో సుమారు మూడున్నర తులాల బంగారం అపహరణకు గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కూసుమంచి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా ఈ నెల 24వ తేదీన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి జైలుకు తరలించారు.
నిందితులు : మొదటి నిందితుడు – కిన్నెర మధు, వీరయ్య కుమారుడు, వయస్సు 41 సంవత్సరాలు, కూలీ, చిలుకూరు గ్రామం, మండలం, సూర్యాపేట జిల్లా. ఇతనిపై గతంలో సూర్యాపేట, నల్గొండ, వరంగల్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో 30కి పైగా నేర కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. గతంలో ఇతనిపై నిర్బంధ చట్టం కింద కూడా కేసు నమోదైంది.
రెండవ నిందితుడు – ముడిగొండ వెంకన్న, కాశయ్య కుమారుడు, వయస్సు 41 సంవత్సరాలు, కూలీ, చిలుకూరు గ్రామం, మండలం, సూర్యాపేట జిల్లా.
కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న కూసుమంచి వలయ పోలీసు అధికారి, ఉపనిరీక్షకుడు, పోలీసు సిబ్బం దిని ఖమ్మం గ్రామీణ సహాయ పోలీసు కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.




## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్, ఆగస్టు 24 (ప్రజా కలం ): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కార వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య దేవ సహాయంతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 42 ఫిర్యాదులు, వినతులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం ప్రజావాణి, జిల్లా ఆర్డీవో మండల స్థాయిల్లో అందిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. తమ శాఖ పరిధిలో లేని సమస్యలను సంబంధిత శాఖలకు వెంటనే




బదిలీ చేసి, శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను శాఖల వారీగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఆర్థికపరమైన అంశాలు, భూ కేటాయింపులు తదితర సమస్యలపై అవసరమైన ప్రతిపాదనలు, నివేదికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపాలని ఆదేశించారు. ఫిర్యాదును స్వీకరించడంతో అధికారుల బాధ్యత పూర్తికాదని సమస్యకు తుది పరిష్కారం లభించే వరకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పాండు కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హలో యువత చలో పెద్ద కొత్తపల్లి

### - యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
### - ఏఐవైఎఫ్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి - జిల్లా కార్యదర్శి బిజ్జ శ్రీనివాసులు




నాగర్‌కర్నూల్ ఆగస్టు 24 (ప్రజా కలం ): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, నిరుద్యోగ నిర్మూలన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి బిజ్జ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. "హలో యువత.. చలో పెద్దకొత్తపల్లి" నినాదంతో ఈ నెల 27న పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్ మహాసభల కరపత్రాన్ని విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువతలో ప్రగతిశీల అభ్యుదయ భావాలు దేశభక్తి లౌకిక ప్రజాస్వామ్య ఆలోచనలు, నైతిక విలువలు మానవత్వాన్ని పెంపొందించేందుకు ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తోందన్నా రు. 1959 మే 3న ఆవిర్భవించిన ఏఐవైఎఫ్ నిరుద్యోగ సమస్య పరిష్కారం, 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు, యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పన కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో యువత విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక కొంతమంది యువత మద్యం సిగరెట్లు ఇతర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన రూ.3 వేల నిరుద్యోగ భృతి కూడా నేటికీ అమలు కాలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశ మల్ల శివకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు వాడాల బాలపీరు యువకులు తన్నీరు మల్లయ్య శివశంకర్ రామస్వామి శేఖర్ సంతోష్ బషీర్ తదితరులు పాల్గొన్నారు

## విద్య వైద్యం రంగాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

### – ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన సిపిఎం బృందం



పాలేరు ఆగష్టు 24( ప్రజా కలం న్యూస్ )రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంపై ,వైద్యరంగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు హక్కుగా అందాల్సిన విద్య, వైద్యం రంగాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తూ.. పేద ప్రజలకు విద్య వైద్యాన్ని దూరం చేసే పనిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పటల్ ను, పి ఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ కూసుమంచి పాఠశాలను పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ ఆస్పటల్ కు చేరుకొని డాక్టర్ లక్ష్మి లోహిత ను ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి సిపిఎం బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్లోనే ల్యాబ్ ,రోగులకు అందించే మందులు, రోగులకు అందించే వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో, మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సబ్ సెంటర్లలో ప్రజల అవసరాలకు, వ్యాధులకు తగ్గట్టుగా మందులు పంపిణీ చేయాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ పేషెంట్లకు మందులు సకాలంలో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కావాలని పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని దూరం చేయడమే కుట్రతోనే ప్రభుత్వ హాస్పిటల్లో సరైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ హాస్పిటల్ లో జనాభాకు తగ్గట్టుగా డాక్టర్లను నియమించి, వైద్య సిబ్బందిని పెంచి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు .అనంతరం మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి తో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, పాఠశాలకు వస్తున్న నిధులు, విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజన సదుపాయాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని బొటని ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్, తెలుగు లైబ్రరీలను, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలని, విద్యార్థులకు తగ్గట్టుగా బోటనీ, జువాలజీ, ఫిజిక్స్ ల్యాబ్ లో సౌకర్యాలు పెంచాలని, తెలుగు లైబ్రరీలో కనీస పాఠ్యపుస్తకాలు, విజ్ఞాన పుస్తకాలు కొంతవరకు మెరుగుపరచాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో డైనింగ్ రూమ్స్ ,టేబుల్స్, లేకపోవడంతో నేలపైన కూర్చొని భోజనం చేయడంలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో వర్షాలు కురుస్తున్న సమయంలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే డైనింగ్ రూమ్, టేబుల్స్, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో కొన్ని మెరుగైన సౌకర్యాలను విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, డివిజన్ నాయకులు శీలం గురుమూర్తి,యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కర్ణ బాబు, గన్య నాయక్, నాయకులు భూక్య నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 15 గంటలు నాన్ స్టాప్ సింగింగ్ తో 9 వరల్డ్ రికార్డ్స్ అందుకున్న మెగా ఐకాన్, సీనియర్ సింగర్ వీవీ రెడ్డి కి సన్మానం

ఖమ్మం ఆగష్టు 24(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని సోమవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో మధురిమ కల్చరల్ ఖమ్మం వారు ఆధ్వర్యంలో జరిగిన పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన మెగాసిని సంగీత విభావరి కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన 15 గంటలు నాన్ స్టాప్ సింగింగ్ తో 9 వరల్డ్ రికార్డ్స్ అందుకున్న మెగా ఐకాన్ , సీనియర్ సింగర్ వీవీ రెడ్డి ని ప్రముఖుల



సమక్షమున స్వరమధురమ కల్చరల్ సంస్థ వారు ఘనంగా సన్మానించారు. మెగాసిని విభాగరికి కళాకారులు, కళాభిమానులు, ప్రేక్షక దేవుళ్ళు, అతిథులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దళితులకు కేటాయించిన భూమి ఆక్రమణకు గురైందంటూ ఆవేదన

ఆళ్లపల్లి, ఆగస్టు 24 (ప్రజాకలం) ఆళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన దళితులకు 1977లో ప్రభుత్వం కేటాయించిన భూమి ఆక్రమణకు గురైందని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.దళితులు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పటి సుదిమల్ల తాలూకా తహసీల్దార్ సర్వే నంబర్ 484లో దళితుల నివాసాల కోసం 2 ఎకరాల 20 గుంటల భూమిని కేటాయించారు. అయితే ఆ



సమయంలో అగ్ని ప్రమాదం సంభవించడం, భూమి నివాసయోగ్యంగా లేకపోవడంతో పాటు తాగునీటి సదుపాయం లేకపోవడంతో ఆ భూమిని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం కొందరు వ్యక్తులు సదరు భూమిని ఆక్రమించుకుని నకిలీ పట్టాలు సృష్టించారని వారు ఆరోపించారు. భూమి తమదేనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు చూపాలని కోరినా చూపకుండా, తమ బంధువైన ఎస్టీ మహిళకు భూమిని విక్రయించినట్లు నాటకం ఆడుతున్నారని వాపోయారు.దళితుల మనుగడ కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిని కాపాడాల్సిన అధికారులే ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి, రికార్డులను పరిశీలించి, భూమిని కాపాడడంతో పాటు తమకు న్యాయం చేయాలని కోరారు.

## బ్రిడ్జి పనులు అసంపూర్తి.. ప్రయాణికులకు తప్పని తిప్పలు



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 24, ప్రజా కలం: ఎర్రవల్లి నుంచి పల్లెపాడు వెళ్లే ప్రధాన మార్గంలో వాగుపై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే దాదాపు 90 శాతం పనులు పూర్తయినా.. రెండు వైపులా మట్టితోలి రహదారి అనుసంధాన పనులు పూర్తికాకపోవడంతో ప్రయాణికులకు రాకపోకల్లో ఇబ్బందులు తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో పల్లెపాడు, షేక్‌పల్లి, శాసనల్ దువాసిపల్లి, చందూరు, మారమునగాల తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి, ఇరువైపులా రహదారి అనుసంధానాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. బ్రిడ్జి పూర్తయితే పలు గ్రామాల ప్రజలు, విద్యార్థులు, రైతులు, ప్రయాణికులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.

## మాచర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### అర్హులందరికీ కార్డులు అందిస్తాం: సర్పంచ్ బుడకల వజ్రమ్మ తిమ్మప్ప

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 24, ప్రజా కలం: గట్టు మండలం పరిధిలోని మాచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బుడకల వజ్రమ్మ తిమ్మప్ప అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు




తీసుకుంటోందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ పాత రేషన్ కార్డును చూపించి కొత్త స్మార్ట్ రేషన్ కార్డును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దింటి సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి ముని నాయక్, వార్డు సభ్యులు జి. రాజేష్, టి. దుల్లన్న, ఎం.డి. శక్షావలి, మేకల రాజు, వై. హనుమంత, కాంట్రాక్టర్ వి. లోకేష్, ఏసీ రాముడు, గద్వాల వీరేష్, తెలుగు తిమ్మప్ప, అగస్టిన్, శివరాజ్, కురువ తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10లోపు వరి సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

### - కూసుమంచి ఏవో రామడుగు వాణి.

పాలేరు ఆగష్టు 24( ప్రజా కలం న్యూస్)ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వరి విత్తనాలతో సాగు చేస్తున్న రైతులు తమ పంట సాగు వివరాలను సెప్టెంబర్ 10వ తేదీలోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సూచించారు.ప్రభుత్వం సూచించిన




బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా రకాల విత్తనాలను డీలర్ వద్ద కొనుగోలు చేసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, విత్తనాల కొనుగోలు బిల్లుతో విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా సొంత విత్తనం లేదా ఇతర రైతుల నుంచి పొందిన విత్తనాలను వినియోగిస్తున్న రైతులు రైతు ధృవీకరణ పత్రంతో పాటు సంబంధిత వివరాలను తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని సూచించారు. నమోదు చేసిన పంట వివరాలను పౌర సరఫరాల శాఖకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. పంట వివరాలను నమోదు చేసుకున్న రైతులే వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు, క్వింటాలుకు రూ.500 చొప్పున ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు అర్హులవుతారని పేర్కొన్నారు. కావున కూసుమంచి మండలంలోని వరి సాగు చేస్తున్న రైతులందరూ నిర్ణీత గడువులోగా తమ పంట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

## వైభవోపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు
- అక్రమ విద్యుత్ కనెక్షన్లు, అధిక శబ్దం, రోడ్ల ఆక్రమణలకు తావు ఇవ్వద్దు - నిమజ్జన పాయింట్ల వద్ద నీటి లభ్యతకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి
- గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్, సిపి.



ఖమ్మం, ఆగస్టు 24( ప్రజా కలం న్యూస్)

వైభవోపేతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. కలెక్టరేట్‌లో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమని, గణేష్ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన అనుమతులు నిబంధనల మేరకు అందిస్తామని తెలిపారు. ప్రతి గణేష్ మండపానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాలు ఏర్పాటు చేసే సమయంలో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, పూర్తి రోడ్డు ఆక్రమించేలా మండపాలు ఏర్పాటు చేయరాదని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయరాదని అన్నారు. అనవసరంగా భారీ సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో గణేష్ నిమజ్జనానికి అవసరమైన నీటి సరఫరాపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలి, ఎలా నిల్వ చేయాలి అనే అంశాలపై ముందుగానే చర్యలు ప్రారంభించాలని, నీటి నిల్వ సాధ్యం కాని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన బ్యారికేడ్లు, క్రేన్లు, త్రాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడా మద్యం విక్రయాలు జరగకుండా మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, వైద్య తదితర అత్యవసర సేవల సంప్రదింపు వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, నిమజ్జన రూట్లలో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతి వినాయక మండపాన్ని రిజిస్టర్ చేసి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్ల వివరాలను ముందుగానే సేకరించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా ఉన్న ఇంటర్నెట్, టీవీ కేబుళ్లను సరిచేయాలని సూచించారు. ప్రతి గణేష్ మండపానికి ప్రభుత్వం నిబంధనల మేరకు విద్యుత్ కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైన్‌మ్యాన్ ద్వారా విద్యుత్ కనెక్షన్ అందించేలా చూడాలని, ప్రజలు స్వయంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ప్రమాదాలకు గురికావద్దని కలెక్టర్ కోరారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. నిమజ్జనం రోజున శోభాయాత్ర, చివరి పూజ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని కోరారు. విగ్రహాల తరలింపునకు అవసరమైన వాహనాలను ముందుగానే బుక్ చేసుకోవాలని, రూట్ మ్యాప్‌ను ముందుగానే ఖరారు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ కమిటీలు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన రూట్ మ్యాప్‌ను ఖరారు చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, అవసరమైన డ్రైవర్లు, మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ సెప్టెంబర్ 15లోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని తెలిపారు. నిమజ్జన రూట్లలో స్ట్రీట్ లైటింగ్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రతి సంవత్సరం అధికారులు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. ఈసారి కూడా అధికారులు, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఫైర్, వైద్య శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రస్తుతం మున్నేరు నదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున వినాయక విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన నీటిని ముందుగానే అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జన పాయింట్ల వద్ద కనీసం 7 ప్లాట్ ఫాం లు, 7 క్రేన్లు ఏర్పాటు చేయాలని కోరారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి, సెప్టెంబర్ 23న నిమజ్జనం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి గణేష్ మండపానికి అవసరమైన అనుమతులు త్వరగా మంజూరు చేయాలని, ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని ప్రతి మండపానికి అందేలా చూడాలని కోరారు. నిమజ్జనం రోజున నిర్వహించే శోభాయాత్ర రూట్‌లో రోడ్డు మరమ్మతులు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, విగ్రహాల తరలింపులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల వద్ద అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేకుండా, రోడ్లను పూర్తిగా ఆక్రమించకుండా ఉత్సవాలు నిర్వహించేలా కమిటీ సభ్యులు సహకరిస్తారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు, నిమజ్జనం జరిగేలా పోలీస్, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం గణేష్ మండపం నిర్వాహకులకు సూచనలు తెలుపుతూ ముద్రించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్, సిపి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ దోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి షఫీని సన్మానించిన తల్లాడ జర్నలిస్టులు..



తల్లాడ ఆగస్టు 24 ప్రజాకలం న్యూస్ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థి షేక్. షఫీని తల్లాడ జర్నలిస్టులు సోమవారం సన్మానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం జిల్లాలో ఆయన విస్తృతంగా ప్రచారం చేపడుతూ పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో తల్లాడకు వచ్చిన ఆయనను తల్లాడ పాత్రికేయులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు ఎండి బహుదూర్, గుడిపల్లి నారాయణ, షేక్ మేహరాజ్, ఇజ్రాయిల్, తదితరులు ఉన్నారు.

## వీరేగాం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి



నిర్మల్, ఆగస్టు 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): వీరేగాం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.. కుభీర్ మండలం లోని వీరేగాం గ్రామం లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు..గ్రామానికి ఇప్పటి వరకు 15 మంది లబ్ధిదారుల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు... ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామస్తులు పలు సమస్యలను విన్నవించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కు మండల నాయకులు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాజీ ఎం. పి. పి. బోయిడి విఠల్, వడ్నం నాగేష్, పార్థి మోహన్, బిజెపి మండల అధ్యక్షులు యేశాల దత్తాత్రి తో పాటు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 8 దరఖాస్తులు

### ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 24, ప్రజా కలం: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి అధ్యక్షతన ప్రజావాణి నిర్వహించారు. ఈ ప్రజావాణిలో వివిధ సమస్యలపై మొత్తం 8 దరఖాస్తులు అందాయి.

ఇందులో తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయానికి సంబంధించినవి 4, ఎంపీడీవో కార్యాలయానికి 1, ఎస్సైకి 2, ఏఈ (ఐబీ)కి 1 దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చన్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి కే. రాజశేఖర్, ఎమ్మార్వో, ఎస్సై, ఏఈ (ఐబీ), మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాల్లో ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వన మహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి

ఖమ్మం జిల్లాలో 31.30 లక్షల లక్ష్యానికి గాను 20.90 లక్షల మొక్కలు నాటి 67శాతం లక్ష్యం పూర్తి

ఆగస్టు 25న మంగళవారం ఖమ్మం జిల్లాలో ఒకే రోజు లక్ష మొక్కలు నాటేలా కార్యాచరణ




ఖమ్మం, ఆగస్టు 24( ప్రజా కలం న్యూస్ )

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం భారీ స్థాయిలో మొక్కలు నాటే ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను, డిఎఫ్ఓ లను ఆదేశించారు.వన మహోత్సవ కార్యక్రమంపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఎఫ్ఓలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటి వరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 9 శాతం లక్ష్యం మాత్రమే పూర్తయిందని, హెచ్ఎండీఏ, సూర్యాపేట, 3 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు, సంగారెడ్డి ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ లక్ష్యం పూర్తయిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లక్ష్య సాధనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వేగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. వన మహోత్సవంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. మొక్కల మనుగడ శాతం అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వెంటనే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అన్నారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల పరిస్థితిపై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా వినియోగించుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ చివరి నాటికి అన్ని లక్ష్యాలను పూర్తి చేసేలా కలెక్టర్లు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.వన మహోత్సవంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భారీ స్థాయిలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మంగళవారం నిర్వహించే సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలపై ప్రజలకు మంచి సందేశం వెళ్లేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో సాధ్యమైన చోట అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. దేవాలయ పరిసర ప్రాంతంలో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని మంత్రి ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు.

ఖమ్మం జిల్లాలో 67 శాతం లక్ష్యం పూర్తి

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద 31.30 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. మంత్రి సూచనల మేరకు మంగళవారం జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 2 లక్షలకు పైగా గుంతలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మంగళవారం ఒకే రోజు 1 లక్ష మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖమ్మం నుంచి వ్యవసాయ శాఖ మంత్రి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండల, గ్రామ స్థాయిల్లో కూడా ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మంగళవారం 1 లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు. మండలాల వారీగా స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఎఫ్ఓకు సూచించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అన్ని వర్గాల ప్రజలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీఆర్‌డీఓ బి. శిరీష, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మిలాద్ ఉన్ నబీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా కలం : మిలాద్ ఉన్ నబీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు కోరారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పండగ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. అందుకోసం అవసరమైన పలు సలహాలు, సూచనలను ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీస్ శాఖ సిబ్బంది, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు నిర్వహించాలి: విహెచ్‌పీ, బజరంగ్‌దళ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 24:

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయాలని విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆర్మూర్ నగర శాఖ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి, అన్ని గణేష్ మరియు దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఉత్సవాల వేళ విద్యుత్ శాఖ అధికారులు అనవసర నిబంధనలతో మండపాల నిర్వాహకులను వేధింపులకు గురిచేయవద్దని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపులు జరిగే రహదారులపై ఉన్న గుంతలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ అంతరాయం కలగకుండా, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా నిమజ్జన సమయంలో దోభిఘాట్ రోడ్డు నుండి గుండ్ల చెరువు వరకు సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించాలని, మున్సిపాలిటీ తరపున తగినన్ని క్రేన్లను అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో విహెచ్‌పీ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా విశేష సంపర్క ప్రముఖ్, ఆర్మూర్ నగర ప్రభారీ అల్జపూర్ అక్షయ్, నగర కార్యదర్శి కొంగి రవి, ఉపాధ్యక్షులు ప్రేమ్, సత్సంగ్ ప్రముఖ్ సచిన్, బజరంగ్‌దళ్ ప్రతినిధులు అరవింద్, సాయి, అనురాగ్, రిషి, లింబాద్రి, శంకర్, మణికంఠ, నిఖిల్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో నాలుగు ఫిర్యాదులు

### - ఎంపీడీవో కార్యాలయంలో మూడు, ఆర్డీఓ కార్యాలయంలో ఒకటి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో వేరువేరుగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం నాలుగు ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి రెవెన్యూ శాఖకు సంబంధించినవి రెండు, విద్యాశాఖకు సంబంధించిన ఒక ఫిర్యాదు వచ్చినట్లు ఎంపీడీవో తాహెరా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ ప్రేమ్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు ఆర్డీవో ప్రభాకర్ తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.






# 25వ వార్షికోత్సవ సంవత్సరంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్

### - టైటిల్‌ను సాధించిన ఐసిఐసిఐ లొంబార్డ్

### భారతదేశపు అతిపెద్ద రహదారి భద్రతా కార్యక్రమంలో

### - భాగంగా న్యూఢిల్లీలో 14 ప్రాంతాల్లో 12 గంటల్లో 25,000o హెల్మెట్ల పంపిణీ

ముంబై, ఆగస్టు 24 (ప్రజా కలం ప్రతినిధి)

భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ సాధారణ బీమా సంస్థ అయిన ఐసిఐసిఐ లొంబార్డ్, 12 గంటల్లో అత్యధిక సంఖ్యలో హెల్మెట్లను పంపిణీ చేసినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్™ టైటిల్‌ను సాధించింది. 2026 ఆగస్టు 10న న్యూఢిల్లీలో 25,468 హెల్మెట్లను పంపిణీ చేయడం ద్వారా ఈ ఘనతను నమోదు చేసింది. సంస్థ ప్రతిష్టాత్మక రోడ్డు భద్రతా సి.ఎస్.ఆర్. కార్యక్రమం 'రైడ్ టు సేఫ్టీ'లో భాగంగా ఈ రికార్డును సాధించింది. రహదారి భద్రతా ప్రమాణాలను ప్రోత్సహించడం, ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక సీటులో ప్రయాణించే వారికి హెల్మెట్ వినియోగాన్ని ప్రోత్సహించడంపై సంస్థకు ఉన్న దీర్ఘకాలిక నిబద్ధతను ఈ విజయం మరింత బలోపేతం చేస్తుంది. ఆగస్టు 10న, 13 పాఠశాలలు సహా మొత్తం 14 ప్రాంతాల్లో నిర్వహించారు. ఇందులో విద్యార్థులు, తల్లిదండ్రులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. అలాగే, రహదారి భద్రతపై అవగాహన కల్పించే ర్యాలీని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ




కార్యక్రమంలో ఐసిఐసిఐ లొంబార్డ్ సీనియర్ అధికారులు, ప్రభుత్వ మరియు పోలీసు శాఖలకు చెందిన పలువురు ప్రముఖ అధికారులు పాల్గొన్నారు. సంస్థ రజతోత్సవాన్ని పురస్కరించుకుని, బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను ప్రోత్సహించడం, రక్షణ పరికరాల వినియోగాన్ని మరింత పెంచడం కోసం గత దశాబ్ద కాలంగా కొనసాగిస్తున్న తమ ప్రయత్నాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిఐసిఐ లొంబార్డ్ రహదారి భద్రతను ప్రోత్సహించే లక్ష్యానికి కట్టుబడి, అవగాహన, నివారణ, పునరావాసం వంటి అన్ని దశల్లో నిరంతరం కృషి చేస్తోంది. సురక్షితమైన రహదారి ప్రయాణ పద్ధతులను మరింత బలోపేతం చేసేందుకు ట్రాఫిక్ పోలీసులతో కలిసి పనిచేస్తోంది. అలాగే, అధిక ప్రమాద ప్రాంతాల్లో జీరో-ఫాటాలిటీ పరిష్కారాలను అమలు చేయడంతో పాటు, నోయిడా మరియు పాట్నాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా ప్రమాద బాధితుల పునరావాసానికి కూడా సంస్థ సహకరిస్తోంది. 2015 నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 7 లక్షలకు పైగా హెల్మెట్లను పంపిణీ చేసి, 25 లక్షలకు పైగా ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావం చూపించాం. ఈ ఘనతపై ఐసిఐసిఐ లొంబార్డ్ మార్కెటింగ్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మరియు సి.ఎస్.ఆర్. విభాగాల హెడ్ షీనా కపూర్ మాట్లాడుతూ, "గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్™ టైటిల్‌ను సాధించడం ఐసిఐసిఐ లొంబార్డ్కు ఎంతో గర్వకారణమైన మైలురాయి. అలాగే, మా 25 ఏళ్ల ప్రస్థానంలో ఇది ఒక చిరస్మరణీయమైన సందర్భం. 2015 నుంచి రహదారి భద్రత మా సామాజిక కార్యక్రమాల్లో కీలక భాగంగా ఉంది. 'రైడ్ టు సేఫ్టీ' కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా లబ్ధిదారులకు ఈ నిబద్ధతను చేరువ చేయగలిగాం. కేవలం 12 గంటల్లోనే 25,000కు పైగా హెల్మెట్లను పంపిణీ చేయడం సమష్టి కృషి శక్తికి నిదర్శనం. అయితే, మా దృష్టిలో రహదారి భద్రత అనేది కేవలం ఒక రికార్డుకు పరిమితం కాదు. సురక్షితమైన నిర్ణయాలు తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించడం, బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను పెంపొందించడం, మరింత బలమైన సమాజాలను నిర్మించడం కూడా ఇందులో భాగమే. హెల్మెట్ల పంపిణీ, అవగాహన కార్యక్రమాల నుంచి జీరో-ఫాటాలిటీ కారిడార్లు, పునరావాసం వరకు, మా భాగస్వాములు, భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేస్తూ, భారత రహదారులపై ప్రమాద మరణాలను తగ్గించి, శాశ్వతమైన మార్పును తీసుకురావడానికి మేము నిరంతరం కట్టుబడి ఉంటాం" అని అన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్™ గుర్తింపు, ఐసిఐసిఐ లొంబార్డ్ కొనసాగిస్తున్న రహదారి భద్రతా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. అదే సమయంలో, దేశవ్యాప్తంగా మరింత సురక్షితమైన రవాణాను ప్రోత్సహించేలా సమాజ భాగస్వామ్యంతో చేపడుతున్న నిరంతర కార్యక్రమాల పట్ల సంస్థకు ఉన్న నిబద్ధతను మరింత బలోపేతం చేసింది.

# మెగా జాబ్ మేళా సక్సెస్

### - సుమారు 10 వేలకు పైగా యువత, 80 ప్రముఖ కంపెనీల హాజరు

### - 1,246 మంది అభ్యర్థులకు అక్కడికక్కడే నియామక ఉత్తర్వులు అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా కలం : ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలోనే అతిపెద్ద స్థాయిలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు సుమారు 10 వేలకు పైగా ఉద్యోగార్థులు హాజరై తమ ప్రతిభను చాటుకుని, ఉద్యోగాలని పొందారు. ఈ మెగా జాబ్ మేళాలో 80 ప్రముఖ జాతీయ, బహుళజాతి సంస్థలు పాల్గొని వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందించాయి. ముఖ్యంగా మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మాస్యూటికల్స్, సాఫ్ట్‌వేర్, ఐటీ, నాన్-ఐటీ, ఎలక్ట్రానిక్స్, వ్యవసాయం, ఏవియేషన్, మెడికల్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ తదితర రంగాలకు చెందిన సంస్థలు తమ నియామక ప్రక్రియను నిర్వహించాయి. యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు అమెజాన్, సాంసుంగ్, జిఓ, డాక్టర్. రెడ్డిస్, టాటా, ఎయిర్టెల్, నిట్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు పలు ఫైనాన్షియల్, ఇన్సూరెన్స్ సంస్థలు కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయి. అదేవిధంగా శ్రీరామ్ ఫైనాన్స్, ×జ వంటి ప్రముఖ ఆర్థిక, బీమా సంస్థలు కూడా ఉద్యోగార్థులకు అవకాశాలు కల్పించాయి. అంతేగాక మెడికల్ రంగానికి చెందిన సంస్థలు, ఫార్మా కంపెనీలు, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగ సంస్థలు, ఐటీ--సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వ్యవసాయ రంగ సంస్థలు, ఏవియేషన్‌తో పాటు ఇతర నాన్-ఐటీ రంగాలకు చెందిన సంస్థలు పాల్గొనడం ఈ జాబ్ మేళాకు ప్రత్యేకతగా నిలిచింది. విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవాలకు అనుగుణంగా సంస్థలు ఉద్యోగ అవకాశాలను అందించడంతో ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ, మెడికల్, ఇతర వృత్తి విద్యార్హతలు కలిగిన యువతకు తమకు అనువైన ఉద్యోగ అవకాశాలను అన్వేషించే అవకాశం లభించింది. జాబ్ మేళాలో నిర్వహించిన ఇంటర్వ్యూలు, ఎంపిక ప్రక్రియల అనంతరం 1,246 మంది అభ్యర్థులకు అక్కడికక్కడే ఉద్యోగ ఆఫర్లు లభించాయి. ఒకే వేదికపై ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొని, ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి ఉద్యోగ అవకాశాలను పొందడం యువతలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ సొంత నియోజకవర్గంలోనే ఇంతటి స్థాయిలో కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకురావడం పట్ల యువత, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ



యువత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది యువతకు ఒకే వేదికపై ప్రముఖ కంపెనీలను పరిచయం చేసి, తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## ప్రజావాణిలో 32 ఫిర్యాదుల స్వీకరణ: సీపీ పి.సాయి చైతన్య




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 24 :

నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య (ఐపీఎస్) స్వయంగా హాజరై, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి నేరుగా 32 అర్జీలను స్వీకరించారు. బాధితుల సమస్యలను ఓపికగా విని, వాటిని చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు బాధితుల సమస్యలపై సీపీ తక్షణమే స్పందించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలతో ఫోన్ లో మాట్లాడి, ఆయా కేసుల స్థితిగతులను తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని క్షేత్రస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి దళారులు, మూడో వ్యక్తి ప్రమేయం లేదా పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని కోరారు. బాధితుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరిస్తూ, ప్రజలకు మరింత దగ్గరవ్వడమే కాకుండా శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రతి సోమవారం ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీపీ పి.సాయి చైతన్య తెలిపారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా కలం : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు చేపడుతున్న 48 గంటల నిరాహార దీక్షకు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్, రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, మండల అధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు సాయిలు, శివ, గజానన్, శివ, తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ సంక్షేమ కమిషన్ చైర్మన్ గా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ప్రజా కలం : తెలంగాణ శాసనసభలో మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ గా కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు వారి సర్వతో ముఖాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని మైనారిటీ సంక్షేమ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన తోట లక్ష్మీకాంతరావుకు శుభాకాంక్షలు తెలిపారు.



## ముంబై గోరేగావ్లో శ్రావణ మాసం బోనాల పండుగ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 24:

శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణమాసం బోనాల పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముంబై పశ్చిమ గోరేగావ్ ప్రాంతంలో నల్గొండ యాదాద్రి జిల్లాలకు చెందిన తెలంగాణ వలసజీవులు ఉ



ంటారు. ఐతే ఆదివారం సాయంత్రం హనుమాన్ నగర్ నుంచి బంగుర్ నగర్ వరకు వందలాది మంది తెలుగు మహిళా భక్తులు పసుపు, కుంకుమ, పూలతో అలంకరించిన బోనాలను తమ నెత్తిపై పెట్టుకొని ఊరేగింపుతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, శోభను తెచ్చారు. చక్కటి క్రమశిక్షణతో అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీపోచమ్మ తల్లి, శ్రీముత్యాలమ్మ తల్లుల చల్లని ఆశీస్సులు తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా లతొపాటు ట్రస్ట్ అధ్యక్షులు కొంద బుచ్చయ్య, బక్క అంజయ్య, బి.మల్లేష్, పరమేశ్ గౌడ్, డప్పు కళాకారులైన ఎర్ర లక్ష్మణ్, కె. కృష్ణ, కడారి కాశయ్య మహరాజ్ పాల్గొన్నారు.

## ధరణి రికార్డుల్లో భూమి వివరాలు నమోదు చేయాలిప్రజావాణిలో జర్నలిస్టు సిరిమల్ల గంగాధర్ దరఖాస్తు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 24:

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు కేటాయించిన భూమి వివరాలను ధరణి రికార్డుల్లో నమోదు చేసి, కొత్త పట్టాదారు పాస్‌బుక్ జారీ చేయాలని కోరుతూ కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు సిరిమల్ల గంగాధర్




(తండ్రి గంగారాం) అధికారులకు విన్నవించారు. కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అధికారులకు ఈ మేరకు ఒక దరఖాస్తును సమర్పించారు. 2005లో అప్పటి ప్రభుత్వం జర్నలిస్టుల కోటా కింద ఉప్లూర్ శివారులోని సర్వే నంబర్ 271/1లో ఒక ఎకరం భూమిని కేటాయించిందని ఆయన దరఖాస్తులో పేర్కొన్నారు. ఆ భూమిని తన భార్య సిరిమల్ల లావణ్య పేరుపై రిజిస్ట్రేషన్ చేసి, పాత పట్టాదారు పాస్‌బుక్‌లో రికార్డు చేసినట్లు తెలిపారు. అయితే, రిజిస్ట్రేషన్ జరిగిన నాటి నుంచి ఇప్పటివరకు రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి మార్పులు జరగలేదని, కొత్త పాస్‌బుక్ కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ధరణి వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా తమ భూమికి సంబంధించిన పూర్తి వివరాలు పోర్టల్‌లో నమోదు కాలేదని గంగాధర్ పేర్కొన్నారు. దీనివల్ల సాంకేతికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి, సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. భూమి వివరాలను ధరణి రికార్డుల్లో ఎక్కించి, తన భార్య సిరిమల్ల లావణ్య పేరిట కొత్త పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేసి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పరమశివుని సన్నిధికి భక్తిశ్రద్ధలతో కావడి యాత్ర

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ (షాపూర్ డివిజన్) పరిధి సంజయ్ గాంధీనగర్ లో సంగీత పాత్ర ఆధ్వర్యంలో సంజయ్ గాంధీనగర్ (షాపూర్ నగర్) నుండి సూరారం శివాలయం వరకు నిర్వహించిన పవిత్ర కావడి యాత్ర కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పాల్గొన్నారు. పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర యాత్రలో పాల్గొని భక్తులందరికీ పరమశివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో యు.ఎన్.ఆర్ సురేష్ గౌడ్, నాగరాజు, సైదులు,రాజేష్, నవీన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడి స్వయంప్రకటనపై అభ్యంతరం

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 24:

నిజామాబాద్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలోని సర్పంచ్‌లకు, అలాగే జిల్లాలోని 32 మండలాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక వ్యక్తి తానే జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. జిల్లాలోని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులందరి అభిప్రాయాలు, సమన్వయం లేకుండా స్వయంగా జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం సరైన విధానం కాదని ఆయన స్పష్టం చేశారు. 32 మండలాల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులకు ఎలాంటి సమాచారం లేకుండా తీసుకున్న నిర్ణయాలకు గుర్తింపు లేదని తెలిపారు. జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మునిపల్లి సాయిరెడ్డికి జిల్లాలోని అన్ని మండలాల సర్పంచ్‌ల మద్దతు ఉందని ఫోరం ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని 300 మందికి పైగా సర్పంచ్‌లు ఆయనకు అండగా ఉన్నారని, ఫోరం అధ్యక్షుడిగా ఆయనకు తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్‌ల ఫోరం నిరంతరం పనిచేస్తోందని మునిపల్లి సాయిరెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలు, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఫోరం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

అదేవిధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా గ్రామ పంచాయతీల సమస్యలు, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టి సారించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఫోరం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. అదేవిధంగా జిల్లాలోని సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు సానుకూలంగా స్పందిస్తున్నారని ఫోరం ప్రతినిధులు తెలిపారు. సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సలహాదారులు సహకరిస్తున్నారని వారు పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచ్‌ల హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఐక్యంగా ముందుకు సాగుతుందని మునిపల్లి సాయిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరికెల జనార్ధన్, ఉపాధ్యక్షులు చింతం ఉమారాణి సంజీవ్, రూరల్ అధ్యక్షులు వాసు, ఇందల్వాయి అధ్యక్షులు సుదర్శన్, రావుట్ల అధ్యక్షులు భూమేశ్, దర్పల్లి అధ్యక్షులు శ్రీను, మోపాల్ అధ్యక్షులు జలేందర్, ఇడపల్లి అధ్యక్షులు రాజు, వెూపాల్, బాల్కొండ అధ్యక్షులు మోహన్, మోస్రా అధ్యక్షులు నీలిమా సాయిగౌడ్, మెండోరా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు దాదాపు 25 మంది సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా లేదా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుల సమ్మతి లేకుండా ఎవరైనా స్వయంగా జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం సరైన పద్ధతి కాదని, ఇలాంటి ప్రకటనలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మునిపల్లి సాయిరెడ్డి స్పష్టం చేశారు.

## ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

### - ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

### - అదనపు కలెక్టర్ పాండు .



సంగారెడ్డి, ప్రతినిధి ఆగస్టు 24( ప్రజా కలం ): జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ నెల 27న గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పాండు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పాండు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 27న నిర్వహించే గ్రామ, వార్డు సభల్లో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లతో పాటు ఏఎస్‌డీ జాబితాలోని ఓటర్ల పేర్లను ప్రజలకు చదివి వినిపించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన పౌరులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు, చిరునామా, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా వివరించాలని సూచించారు. అర్హత లేని వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో నమోదై ఉన్నట్లయితే, వాటిని తొలగించేందుకు ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ కాని, అనామలీన్‌గా గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని, ప్రతి నోటీసులో విచారణ తేదీ, సమయం, ప్రదేశాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేయాలని, సభలకు సంబంధించిన ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని తెలిపారు.

ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివరించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

### మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 24, (ప్రజా కలం )

ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా తనదైన ముద్ర వేస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యంగా కేఎల్ఆర్ ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటికి పరిష్కార మార్గాలు చూపించడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తున్నారు.పదవి కంటే ప్రజాసేవే ముఖ్యమనే ఆలోచనతో, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అనే సంకల్పంతో కేఎల్ఆర్ పనిచేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.



మహేశ్వరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేఎల్ఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి.

## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఆహ్వానించిన తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

మహేశ్వరం, ఆగస్టు 24, (ప్రజా కలం )

అంబోజి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీశ్రీ సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాలు ఘటం మహోత్సవ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ మేరకు తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీ కాంటేకార్ మధుమోహన్ న్యూఢిల్లీలో హైదరాబాద్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కాంటేకార్ మధుమోహన్ మాట్లాడుతూ, ప్రతి ఏటా ఎంతో భక్తిశ్రద్ధలతో, వేలాది మంది భక్తుల సమక్షంలో సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈసారి ఉత్సవాన్ని మరింత పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగకు కేంద్ర మంత్రి హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఆహ్వానాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారని, తేదీని బట్టి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారని మధుమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అంబోజి శ్రీకాంత్ యాదవ్ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొననున్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:24 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,అర్హతల మేరకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి సమస్యలపై వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వచ్చి దరఖాస్తులు సమర్పిస్తున్నారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి,నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 90 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ,ఎస్‌డీసీ సుదర్శన్‌రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



# నరేంద్రమోడీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుంది

## - బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు

## - విహెచ్ ఆద్వర్యంలో ధర్నాచౌక్ వద్ద మహాధర్నా

## - పెద్ద ఎత్తున హాజరైన వివిధ పార్టీల బీసీ నాయకులు బీసీ సంఘాల నాయకులు

హైద్రాబాద్ ఆగస్టు 24(ప్రజాకలం న్యూస్)

మోదీ ప్రభుత్వం జనగణనలో కుల గణనను చేయకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు ఆగ్రహం వ్యక్తి చేశారు. ఈ మేరకు వి. హన్మంతరావు ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ జనగణనలో కుల గణనను చేయాలని, బీసీలకు న్యాయం జరగాలని నరెంద్రమోడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ఆల్ పార్టీ నాయకులు, బీసీ సంఘ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మహిళా కాంగ్రెస్, జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మద్దతు తెలుపుతూ భారీ ఎత్తున



పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ

జనగణనలో కుల గణనను చేయాలని, బీసీలకు న్యాయం జరగాలని నరెంద్రమోడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మోదీ ప్రభుత్వం జనగణనలో కుల గణనను చేయకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ అన్నట్టు మేమెంతో మాకంత అనే నినాదంతో దేశంలో జన గణన జరగాలని డిమాండ్ చేశారు. ఇటు బీసీలకి 33% మహిళా రిజర్వేషన్ బిల్లులో కూడా ఓబీసీ మహిళలకు అన్యాయం చేసింది ఈ మోదీ ప్రభుత్వం.

ఒక బీసీ ప్రధాని అయి ఉండి బీసీలకు అన్యాయం చేస్తున్న మోదీని గద్దె దించేలా, బీసీలం అందరము ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మదుసూదనాచారి, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు జాజుల వి. శ్రీనివాస్ గౌడ్,
బిసి వెల్ఫేర్ అసోషియేషన్ జాతీయ కన్వినర్ గుజ్జ కృష్ణ,
బాలగౌని బాలరాజ్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు మోతే రోహిత్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, చైర్మన్లు సరిత తిరుపతయ్య, రేణుక, వైస్ చైర్మన్లు బోయ నగేష్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీష్ గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం

## -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

## -ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 24,(ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. బడంగ్‌పేట్ లోని ఏజీఆర్ కాలనీలో రూ. 36 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, నాదర్‌గుల్ శాంతి నగర్ కాలనీలో రూ. 16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, గుర్రంగూడ జీబీఆర్ కాలనీలో రూ. 13 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మొత్తం రూ. 65 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులతో ఆయా కాలనీలలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. కాలనీలలో మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు ప్రజల రోజువారీ అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులను చేపడుతున్నామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మల్కాజిగిరి--మౌలాలి సర్కిల్ సీనియర్ సిటిజన్స్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మల్కాజిగిరి ఆగస్టు 24(ప్రజా కలం ప్రతినిధి): తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ సంఘం మల్కాజిగిరి--మౌలాలి సర్కిల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేరేడుమెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఎన్నికల అధికారి సమక్షంలో




ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పి. నర్సింగరావు మాట్లాడుతూ వయోవృద్ధులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, సంక్షేమ నిధులు నేరుగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం, హక్కుల పరిరక్షణకు నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

నూతన కార్యవర్గం: అధ్యక్షుడిగా భానుమూర్తి, ఉపాధ్యక్షులుగా కే. విజయ్ కుమార్, బి. అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎల్. కిష్టయ్య, సంయుక్త కార్యదర్శిగా జి. శ్రీనివాస్, నిర్వాహకుడిగా కే. బాలస్వామి, కోశాధికారిగా జి.వి.ఎస్. సత్యనారాయణ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఆర్.వి. సూరిబాబు, ఏ. మహేశ్వరరావు, పి. రాములు గౌడ్, బి. ఈశ్వర్ గౌడ్, వి.టి. కృష్ణ ఎన్నికయ్యారు.

# విద్యార్థుల భవిష్యత్తు తో ప్రభుత్వం చెలగాటాం: మాధవరం కాంతారావు

కూకట్ పల్లి, ఆగస్టు 24, ప్రజా కలం ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు భాజపా కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు కూకట్ పల్లి బిజెపి నాయకులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి అధ్యక్షులు మాధవరం కాంతారావు అధ్యర్యంలో నాయకులు కూకట్ పల్లి నుండి భాజపా కార్యాలయానికి తరలివెళ్లారు. రామచందర్ రావుతో కలిసి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందుల్లో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రస్తుతం పదివేల కోట్ల నుంచి 12 వేల కోట్ల వరకు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని, చదువులు పూర్తయిన సర్టిఫికెట్లు ఇంకా అందలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం




వెంటనే నిధులు విడుదల చేసి, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల పట్ల అశ్రద్ధ వీడాలని, లేదంటే అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ నర్వ పవన్, జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గం ఓబీసి కన్వీనర్ వినోద్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

## - 13 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన

## - గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం,ఆగస్టు 24, (ప్రజా కలం )

మహేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం గ్రామంలో రెండు నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ , ఉప సర్పంచ్ జోరాల రమేష్ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సొంత నిధులు జిపిజిఫ్ కింద



రూ. 8.00 లక్షలతో జోరాల పర్వతాలు ఇంటి నుండి బహదూర్ గూడెం సుధాకర్, ఇంటి వరకు ఒక సీసీ రోడ్డును, అలాగే విబిజిర్ఏఎంజి నిధుల కింద రూ. 5.00 లక్షలతో మిద్దింటి సుదర్శన్, ఇంటి నుండి బొమ్మనమైన అంజయ్య, ఇంటి వరకు మరో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ, మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ పాలకవర్గం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజలకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రోడ్లను అందించేందుకు కృషి చేస్తున్నామని, ఈ రెండు రోడ్లు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరమవడంతో పాటు రోడ్లపై మురికి నీరు నిలవకుండా ఉండి సీజనల్ వ్యాధుల నుండి కూడా ఉపశమనం లభిస్తుందని తెలిపారు. రోడ్డు పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడవద్దని, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి సుజాత, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, నాయకులు కర్రోళ్ళ చంద్రయ్య, తింగిర్ కార్ మక్కాజీ, సున్నం కృష్ణ, మిద్దింటి బీరప్ప, బొమ్మనమైన అంజయ్య, తింగిర్ కార్ నరేందర్, మిద్దింటి సిద్ధార్థ, బొమ్మనమైన మహేష్ బాబు, మోతే కృష్ణ, ముచంతల శ్రీను, కాట్రవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల అభివృద్ధికి భారీగా నిధులు

## రూ.1.68 కోట్లతో తాగునీరు, రోడ్లు, మురుగునీటి పనులకు శ్రీకారం...

పటాన్‌చెరు, ఆగస్టు 24 (ప్రజా కలం) ప్రతినిధి

నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి వేగంగా పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, పూర్తయిన తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. బొంతపల్లిలో న్యూల్యాండ్ పరిశ్రమ సహకారంతో రూ. 86.50 లక్షలతో రెండు ఎత్తైన నీటి నిల్వ ట్యాంకులు, వీరన్నగూడెంలో రూ. 15 లక్షలతో మురుగునీటి కాలువల పనులకు శంకుస్థాపన చేశారు. గుమ్మడిదలలో హానర్ ల్యాబ్స్, మైత్రి పరిశ్రమల సహకారంతో రూ. 45 లక్షలతో సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ పనులకు శ్రీకారం చుట్టారు నాగిరెడ్డిగూడెంలో న్యూల్యాండ్ పరిశ్రమ సహకారంతో రూ. 22 లక్షలతో నిర్మించిన నీటి ట్యాంకును ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. రహదారులు, తాగునీరు, మురుగునీటి కాలువలు,



పారిశుద్ధ్య సదుపాయాలను బలోపేతం చేసి గుమ్మడిదలను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతకు రాజీ లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కమిషనర్ దశరథ్, కౌన్సిలర్లు, సహనామినేటెడ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# విరాహత్ అలీని పరామర్శించిన పలువురు ప్రముఖులు

గజ్వేల్:24ఆగష్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ( టియుడబ్ల్యూజె ) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాతృవియోగంతో బాధపడుతున్న నేపథ్యంలో గత ఆరు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు గజ్వేల్‌కు తరలివచ్చి ఆయనను పరామర్శిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ అయోధ్య రెడ్డి, టీ-శాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాధిక్, ప్రజాపక్షం పత్రిక ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బి. కిరణ్, స్నేహ విద్యాసంస్థల చైర్మన్ వి. సత్యనారాయణ, తెలంగాణ మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు విరాహత్ అలీని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, మాతృవియోగం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# బాల్యవివాహం చేయొద్దు.. బాలల భవిష్యత్తును తుంచొద్దు.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 24.

తొగుట మండల కేంద్రంలోని కేజీబీవీలో కలెక్టర్, డీసీపీవో ఆదేశాల మేరకు ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తొగుట ఎస్సై నవీన్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలు చేసినా, సహకరించినా బాల్యవివాహాల నిరోధక చట్టం--2006 ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. జీవితంలో స్థిరపడిన తర్వాతే వివాహం చేసుకోవాలనే సంకల్పంతో చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆశ్రిత సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ గణేష్ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అన్నారు. ఎక్కడైనా బాల్యవివాహం జరగబోతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 112 లేదా 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎస్సై నవీన్ బాల్యవివాహాల నిరోధక చట్టం--2006 వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ ఉమ, ఆశ్రిత కమ్యూనిటీ సోషల్ వర్కర్ మౌనిక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



## నేతు మాధవరెడ్డి లేని లోటు తీరనిది

కూకట్‌పల్లి, ఆగస్టు 24, ప్రజా కలం ప్రతినిధి:

వివేకానందనగర్ డివిజన్‌లోని వై2కె స్టేషనరీ యాజమాన్యం నేతు మాధవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సంతాప దినాల్లో భాగంగా అల్విన్ కాలనీ సాయినగర్‌లోని రాజేశ్వరి వృద్ధుల ఆశ్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త సాయికుమార్, ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సి హెచ్ వి రామారావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు పాలు, పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి సేవలను గుర్తుచేసుకుని ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. నేతు మాధవరెడ్డి లేని లోటు తీరనిదని అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు రాజేశ్వరి, గోరంట్ల స్వాతి, మహాలక్ష్మి, బాలమురళి, కిషోర్, వెంకట్, మురళి, సంపూర్ణ టవర్స్ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ కంటి వ్యాధులకు ఏఐ చెక్

### మధుమేహ నేత్రవ్యాధుల గుర్తింపునకు ఏఐ పరిశోధన

పటాన్‌చేరు, ఆగస్టు 24 (ప్రజా కలం) ప్రతినిధి

మధుమేహంతో వచ్చే కంటి వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు కృత్రిమ మేధస్సు ఆధారిత విధానాలపై పరిశోధన చేసిన గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ పరిశోధక విద్యార్థిని జి. కార్తీక పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించారు. మధుమేహ రెటినోపతి, సంబంధిత కంటి వ్యాధుల స్వయంచాలక గుర్తింపు, వర్గీకరణ'పై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగ సహాయ ఆచార్యుడు డాక్టర్ ఎన్. విజయకుమార్ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన సాగింది. రెటీనా చిత్రాల ద్వారా వ్యాధులను కచ్చితంగా గుర్తించేందుకు



లోతైన అభ్యసనం, దృశ్య రూపాంతరకాలు, జనరేటివ్ అడ్వర్సేరియల్ నెట్‌వర్క్‌లను ఉపయోగించినట్లు డాక్టర్ విజయకుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు నేత్ర వ్యాధి నిర్ధారణకు ఈ పరిశోధన ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్ కార్తీకను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, విభాగాధిపతి డాక్టర్ ఎస్. మహబూబ్ బాషా, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు..

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా చేబర్తి యాదగిరి

గజ్వేల్:24 ఆగష్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన చేబర్తి యాదగిరి మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాదిగలు, అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం జరిగే ఉద్యమాల్లో మాదిగ ఉద్యోగుల సమాఖ్య పాత్ర కీలకమని ఆయన అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య పునర్నిర్మాణంలో భాగంగా జాతీయ,రెండు తెలుగు రాష్ట్రాల కమిటీలను ప్రకటించారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర



అధ్యక్షుడిగా చేబర్తి యాదగిరి మాదిగను నియమించారు. బుద్ధుడు,పూలే,అంబేద్కర్, కాన్షీరాం, జగ్జీవన్ రామ్ వంటి మహనీయులు ఆకాంక్షించిన నవసమాజ నిర్మాణం కోసం సమాఖ్య పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చేబర్తి యాదగిరి మాట్లాడుతూ,అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో జరిగే పోరాటాల్లో చురుకుగా పాల్గొంటామని అన్నారు. తెలంగాణ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పీఆర్సీ,డీఏ,సీపీఎస్ తదితర సమస్యలపై కార్యాచరణ రూపొందించి, మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించిన మంద కృష్ణ మాదిగతో పాటు జాతీయ,రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుంది.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

### -టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనరసింహ
### -ఉమ్మడి మెదక్ జిల్లా పీఏసీ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీలపై విమర్శనాస్త్రాలు
### .- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు.





సంగారెడ్డి ప్రతినిధి
ఆగస్టు 24(ప్రజా కలం):

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రధాన బలమని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు, పదవులు దక్కుతాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ స్పష్టం చేశారు. సోమవారం మెదక్ పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా పీఏసీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం చేశారో మాజీ మంత్రి హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలు, అవినీతి ప్రజలకు ఇంకా గుర్తున్నాయన్నారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు, మార్ఫింగ్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు నెలలో 20వ తేదీ వరకు కూడా జీతాలు అందని పరిస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు విషయంలో రైతులపై కేసులు పెట్టిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపైనా ఆయన విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎన్ని ఉద్యోగాలు కల్పించారో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను తొలగించారని, కాంగ్రెస్ హయాంలో ఏర్పాటైన పలు కంపెనీలను అదానీ, అంబానీలకు అప్పగించారని ఆరోపించారు.తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని, అర్హులైన పేదలు ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద పిల్లల కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఉందని, బీఆర్ఎస్ లో రాజయ్య, ఈటల రాజేందర్ వంటి నేతలను అన్యాయంగా తొలగించారని విమర్శించారు. పార్టీ నియమావళిని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ - ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ.. తాము ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు కార్యకర్తల కృషే కారణమని, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని, భవిష్యత్తులోనూ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే లక్ష్యంతో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా తమ ఓట్లను తామే పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీకి నష్టం కలిగించే వర్గాలను ప్రోత్సహిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

### రిజిస్ట్రేషన్ లేని ఆసుపత్రులు డయోగ్నస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.
### సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి.

సిద్దిపేట 24 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్--1994 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌లపై జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు,స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్ల యాజమాన్యాలు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్--1994 ప్రకారం చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు.కొత్తగా స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్లు,ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని సంప్రదించి, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.జిల్లా జడ్జి సుదర్శన్ మాట్లాడుతూ అన్ని ఆసుపత్రుల్లో పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్--1994కు సంబంధించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని




సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించే జిల్లా స్థాయి కమిటీ సమావేశాల్లో ఆసుపత్రులకు సంబంధించిన వివరాలను కమిటీ ముందు ఉంచాలని అన్నారు.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్--2010పై మాట్లాడుతూ,అన్ని ఆసుపత్రులు చట్ట నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసి,తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పొందాలని సూచించారు.రిజిస్ట్రేషన్ పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు చట్ట నిబంధనలను పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో అదనపు డీసీపీ కుశాల్కర్,డీఆర్వో నాగరాజమ్మ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

### -ముసాయిదా ఓటర్ల జాబితా, ఏఎస్‌డీ జాబితా చదివి వినిపించాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి: ఆగస్టు 24, 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గ్రామ,వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా ఎన్నికల అధికారులు,ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో గ్రామ,వార్డు సభల నిర్వహణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ల జాబితా,ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితాలను బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ల సమక్షంలో చదివి వినిపించాలని సూచించారు.సభల



సమయంలో బూత్ స్థాయి అధికారులు ఫారం--6,7,8లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను నమోదు చేయాలని తెలిపారు.అనామలీస్,మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన వివరాలను బూత్ స్థాయి అధికారులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న నోటీసుల జనరేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి సంబంధితులకు నోటీసులు అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట అదనపు ఏఈఆర్ఓల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను మంగళవారం లోగా పంపించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కె.హైమావతి మాట్లాడుతూ జిల్లాలో అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన నోటీసుల జనరేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయిందని తెలిపారు.కార్యాచరణ ప్రకారం ఈ నెల 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదనపు ఏఈఆర్ఓలకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా పంపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ,ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "అటవీ సిబ్బందికి నేర పరిశోధనపై ఒక్కరోజు ప్రత్యేక శిక్షణ: పోలీస్ కమీషనర్"

నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 24:

నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందికి నేర పరిశోధన ,కేసుల దర్యాప్తు ,కోర్టు విచారణలో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన అంశాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం పోలీస్ కమీషనర్ కమాండ్ కంట్రోల్ హాల్ యందు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు , సిబ్బందికి కేసుల దర్యాప్తును శాస్త్రీయంగా,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పూర్తి చేయాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. కేసు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ దశ నుంచి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేసే వరకు ప్రతి దశలో సత్వర చర్యలు తీసుకోవడం , నేరానికి సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం , నిందితులపై నేరం రుజువయ్యేలా పక్కా ఆధారాలను సేకరించడం వంటి అంశాలను వివరించారు. అలాగే భారతీయ నాగరిక్ సురక్షా సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్ ) , 2023లోని దర్యాప్తు , సాక్షుల విచారణ , శోధనలు , కేసులను మేజిస్ట్రేట్‌కు పంపడం , దర్యాప్తు పూర్తయిన అనంతరం నివేదిక సమర్పించడం వంటి నిబంధనలను సమర్థవంతంగా అమలు చేసే విధానాలపై శిక్షణ ఇచ్చారు. బి ఎన్ ఎస్ ఎస్ లో దర్యాప్తుకు సంబంధించిన సెక్షన్లు 176 నుంచి 193 వరకు , అలాగే సమన్లు ,వారెంట్ల అమలుకు సంబంధించిన నిబంధనలు పొందుపరచబడ్డాయి. సాంకేతిక మరియు శాస్త్రీయ ఆధారాల ప్రాధాన్యతపై కూడా ప్రత్యేకంగా వివరించారు. నేర స్థలంలో లభించే భౌతిక ఆధారాలు , డిజిటల్ ఆధారాలు , ఫోటోలు , వీడియోలు , సీసీటీవీ ఫుటేజీ తదితరాలను నిబంధనల ప్రకారం సేకరించి , వాటి సమగ్రతను కాపాడుతూ కేసు దర్యాప్తులో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేరానికి సంబంధించిన వస్తువులు , నమూనాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ ( ఎఫ్ ఎస్ ఎల్ )కు నిబంధనల ప్రకారం సురక్షితంగా పంపించడం,సరైన ప్యాకింగ్ , లేబులింగ్,సీల్ , డాక్యుమెంటేషన్ , చైన్ ఆఫ్ కస్టడీ వంటి అంశాల్లో జాగ్రత్తలు పాటించడం ద్వారా కోర్టులో సాక్ష్యాల విలువను కాపాడుకోవాలని వివరించారు. అదేవిధంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో సాక్షులకు సమన్లు , నిందితులకు వారెంట్లు సకాలంలో అమలు చేయడం , వాటి అమలుపై నిరంతరం పర్యవేక్షణ చేయడం,కోర్టు విచారణకు అవసరమైన సాక్షులను సమయానికి హాజరుపరచడం




వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కేసు నమోదు చేయడం మాత్రమే కాకుండా,నేరం కోర్టులో నిరూపితమై నిందితుడికి చట్ట ప్రకారం శిక్ష పడే విధంగా దర్యాప్తు నాణ్యతను పెంచుకోవడం ప్రతి దర్యాప్తు అధికారికి ప్రధాన లక్ష్యం కావాలని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్., సూచించారు. అటవీ నేరాలకు సంబంధించిన కేసుల్లో పోలీస్ , అటవీశాఖల మధ్య సమన్వయం , శాస్త్రీయ దర్యాప్తు , సాంకేతిక పరిజ్ఞానం వినియోగం , న్యాయపరమైన ప్రక్రియలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా కేసుల దర్యాప్తు మరింత పటిష్టంగా , వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జిషీట్ దాఖలు,సాక్ష్యాల సేకరణ,ఎఫ్ ఎస్ ఎల్ నివేదికలు,కోర్టు ప్రక్రియలు, సమన్లు,వారెంట్ల అమలు తదితర అంశాలపై అటవీశాఖ సిబ్బందికి ప్రాయోగిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.సి.ఆర్.బి ఏసిపి బి.గురు నాయుడు , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్. అంజయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , మల్లేశం ,ఎస్.ఐ జె. వరప్రసాద్ రెడ్డి ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్ మరియు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్‌లో ఎంజేపీ దౌల్తాబాద్ ప్రభంజనం.

దుబ్బాక ప్రజాకలం ఆగస్టు 24:

సిద్దిపేట జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఎంజేపీ దౌల్తాబాద్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 9 పతకాలు సాధించి కళాశాలకు ఘన కీర్తి తీసుకొచ్చారు. ఇందులో 4 స్వర్ణ, 3 రజత, 2 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ విజయంతో కళాశాలకు చెందిన ప్రవీణ్, దేవిదాస్, విష్ణు, రాఘవేంద్రలు ఈ నెల 26, 27 తేదీల్లో హన్మకొండలో జరిగే సౌత్ జోన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ పతకాలు సాధించి కళాశాల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ, పీఈటీలు బస్వరాజ్, డాంబులను కూడా అభినందించారు.



# మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## పటిష్ట బందోబస్తు, నిరంతర నిఘా ఉండాలి: సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్..

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:24 ఆగష్టు 2026 (ప్రజాకలం ప్రతినిధి)

ఈ నెల 26న జరగనున్న మిలాద్-ఉన్-నబీ వేడుకలు,ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాలను ప్రశాంతంగా,సురక్షిత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్,జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,సైబరాబాద్ ట్రాఫిక్ మరియు జోన్-III ఇన్‌చార్జ్ డీఐజీ పోలీసు అధికారులను ఆదేశించారు. మిలాద్-ఉన్-నబీ వేడుకల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై కరీంనగర్, సిద్దిపేట,రాజన్న సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్ జిల్లాల పోలీసు అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పలు సూచనలు చేశారు.

ర్యాలీ మార్గాల్లో పటిష్ట బందోబస్తు

మిలాద్-ఉన్-నబీ ర్యాలీలు జరిగే మార్గాలను ముందుగానే పరిశీలించి, ఎలాంటి అడ్డంకులు లేకుండా అవసరమైన క్లియరెన్స్ చర్యలు చేపట్టాలని సూచించారు.ర్యాలీ మార్గాల్లో తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మత పెద్దలతో సమన్వయం

స్థానిక మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, వివిధ వర్గాల ప్రతినిధులతో ముందస్తుగా సమన్వయం చేసుకుని శాంతియుత వాతావరణాన్ని ప్రోత్సహించాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి,వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

విద్వేష ప్రసంగాలపై కఠిన చర్యలు

సమాజంలో ద్వేషాన్ని పెంచేలా,మత విద్వేషాలను రెచ్చగొట్టేలా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రసంగాలు,వ్యాఖ్యలు లేదా ఇతర చర్యలకు పాల్పడితే చట్టప్రకారం అత్యంత కఠినంగా వ్యవహరించాలని సన్‌ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు.

పోలీసు సిబ్బంది సంయమనంతో విధులు నిర్వహించాలి

ప్రజా ఆందోళనలు, నిరసనలు లేదా ఇతర సున్నిత పరిస్థితుల్లో బందోబస్తులో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది అత్యంత వృత్తి నైపుణ్యంతో,ఓర్పుతో,అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరిస్థితులను అదుపులోకి తీసుకురావడంలో సంయమనం పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ పరిణామాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నిరంతర నిఘా కొనసాగించాలి

క్షేత్రస్థాయిలో ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర నిఘా కొనసాగించాలని, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మిలాద్-ఉన్-నబీ వేడుకలు,ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాలు ప్రశాంతంగా,సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు ఎస్ఐలు,సీఐలు పై సూచనలను కచ్చితంగా అమలు చేయాలని సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశించారు.



# ఆకలి తీర్చడం సామాజిక బాధ్యత

### శ్రావణ్ కుమార్,ప్రియా బండి

### నగరంలో అనాధాలకు అన్నధానం

### ఆసుపత్రుల్లో రోగుల బంధువులకు భోజనం

### సమాజిక సేవలో శ్రీనారాయణి ఎడ్యుకేషనల్ సొసైటీ

హైదరాబాద్, ఆగస్టు 24 (ప్రజాకలం) :

సమాజంలో ఆకలితో ఉన్నపేదలు, రోగులకు సహాయం చేస్తూ..అండగా నిలువడమే తమ ధ్యేయం అని శ్రీ నారాయణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ తెలిపారు.సోమవారం గరంలోని ప్రధాన కూడళ్లు , ఆస్పత్రి పరిసరాల్లో ఆకలితో అలమటించే వందలాది మంది పేదలకు భోజన ప్యాకెట్లను అందజేశారు. వనస్థలిపురం, ఎల్బీనగర్, కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్, నాగోల్, సికింద్రాబాద్, గాంధీ ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆహారాన్ని పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో ఆకలితో ఉన్న పేదలకు, రోగుల సహాయకులకు తమ వంతు సాయం అందించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం చేపట్టామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఈ సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షుడు వి. శ్రావణ్ కుమార్ బండి, ప్రియా బండి దంపతులు స్వయంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉచిత అన్నదాన పంపిణీ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది మహాలక్ష్మి, ప్రియాంక, అనుష తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ శిక్షణతో ప్రాణాలు కాపాడాలి

### అత్యవసర సమయాల్లో సీపీఆర్ ఎంతో కీలకం

### ప్రతి పోలీసు సిబ్బంది సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

### మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

మెదక్: అత్యవసర పరిస్థితుల్లో అందించే సీపీఆర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని విలువైన ప్రాణాలను కాపాడాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. పోలీసులు నిత్యం ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తారని, ప్రమాదాలు, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో సంఘటనా స్థలానికి ముందుగా చేరుకునే అవకాశం పోలీసులకే ఎక్కువగా ఉంటుందని తెలిపారు. యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ నిర్వహించారు. అత్యవసర సమయంలో సీపీఆర్‌ను ఎప్పుడు, ఎలా చేయాలనే అంశాలను వైద్య నిపుణులు ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. సీపీఆర్ చేసే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గుండెపోటు లేదా ఇతర కారణాలతో వ్యక్తి అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి శ్వాస తీసుకోలేని పరిస్థితి ఏర్పడినప్పుడు ఆస్పత్రికి తరలించేలోపు సీపీఆర్ అందించడం ఎంతో కీలకమన్నారు. సకాలంలో సరైన విధంగా సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. సీపీఆర్ ఎప్పుడు, ఎక్కడ అవసరం వస్తుందో చెప్పలేమని.. అందుకే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తప్పనిసరిగా సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించి బాధితుడికి అవసరమైన ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలు చేపట్టేలా ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలన్నారు. పోలీసులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలకు కూడా సీపీఆర్ ప్రాముఖ్యతను తెలియజేయాలని ఎస్పీ కోరారు. ఒక వ్యక్తి ప్రాణాపాయంలో ఉన్నప్పుడు సీపీఆర్ ద్వారా ప్రాణాలను కాపాడగలిగితే అంతకంటే గొప్ప సేవ మరొకటి ఉండదన్నారు. ఈ శిక్షణను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా, అవసరమైన సమయంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, యూత్ ఫర్ సేవా ప్రతినిధులు పాల్గొన్నారు

# మనమందరం కలిసి మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడదాం

మహబూబాబాద్ : బయ్యారం మండలం సంతులాల్‌పాడు గ్రామపంచాయతీలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 'మన ఊరు – మన బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 800 మంది ప్రజలు పాల్గొన్నారు. ముందుగా గ్రామస్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వినియోగం, సీసీ కెమెరాల అవసరం, వాటి ప్రయోజనాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొత్తపేట సర్పంచ్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆలోచనలకు అనుగుణంగా మొదటి విడతలో కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో 26 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అనంతరం దొంగతనాలు గణనీయంగా తగ్గాయని, బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వంటి మాదకద్రవ్యాలను వినియోగించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు సీసీ కెమెరాలను చూసి భయపడుతున్నారని తెలిపారు. ప్రజలు, పోలీసుల సమన్వయంతో గ్రామంలో మరింత భద్రతను పెంపొందించుకోవచ్చని అన్నారు. సంతులాల్‌పాడు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని సురక్షితంగా ఉంచేందుకు పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామాన్ని మాదకద్రవ్యాల నుంచి కాపాడటంతో పాటు యువతను గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ప్రజలందరం కలిసి బాధ్యతగా వ్యవహరిస్తామని అన్నారు. అనంతరం గ్రామస్థులు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం, గంజాయి నుంచి గ్రామాన్ని మరియు యువతను రక్షించడం వంటి అంశాలపై సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు

### -50 కేసుల పరిష్కారం.. -రూ.2.80 లక్షల జరిమానా..

### -డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 12 మందికి జైలు

గజ్వేల్:24 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.ఆగస్టు 14 నుంచి 24వ తేదీ వరకు గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను కోర్టు పరిష్కరించింది.ఈ కాలంలో మొత్తం 50 కేసులు పరిష్కారం కాగా,రూ.2.80 లక్షల జరిమానా విధించారు.వీటిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబంధించిన 30 కేసులు,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 20 కేసులు ఉన్నాయి.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 12 మందికి జైలు శిక్ష విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ తెలిపారు.

కేసుల వివరాలు

- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు:30
- లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన కేసులు: 20
- మొత్తం కేసులు: 50
- మొత్తం జరిమానా: రూ.2,80,000
- జైలు శిక్ష పడిన వారు: 12 మంది

12 మందికి జైలు శిక్ష

కాసా రమేష్ (41), దండుపల్లి, వర్గల్ మండలం -- 3 రోజుల జైలు శిక్ష.
పండుగ కర్ణాకర్ (29), గాగిల్లాపూర్, మద్దూర్ మండలం -- 3 రోజుల జైలు శిక్ష.
గొల్ల నరేష్ కుమార్ (39), రాఘునాథపూర్, రాజాపేట మండలం -- 2 రోజుల జైలు శిక్ష.
మాదోత్ సంతోష్ (40), రాజాపేట, రాజాపేట మండలం -- 3 రోజుల జైలు శిక్ష.
జెర్రిపోతుల మహేష్ (24), మల్కాపూర్, తుర్కపల్లి మండలం -- 5 రోజుల జైలు శిక్ష.
కోడవత్ అజయ్ కుమార్ (30), నాచారం, ఉప్పల్ మండలం, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా -- 5 రోజుల జైలు శిక్ష. బింగి సత్యనారాయణ (35), కర్కపట్ల, మర్కుక్ మండలం -- 4 రోజుల జైలు శిక్ష. మండల మధుసూదన్ రెడ్డి (38), చేబర్తి, జగదేవ్‌పూర్ మండలం -- 3 రోజుల జైలు శిక్ష.
పోరెడ్డి ఏ మునిగడప శ్రీకాంత్ (34), ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, గజ్వేల్ -- 2 రోజుల జైలు శిక్ష.
ఎర్రబోయిన వెంకటేష్ (55), కొంతన్‌పల్లి, శివంపేట మండలం -- 3 రోజుల జైలు శిక్ష.
కుంట రాజ్‌కుమార్ (28), వేములఘాట్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ -- 2 రోజుల జైలు శిక్ష.
అతర్‌సుమా పవన్ (40), గంగాపూర్, మర్కుక్ మండలం -- 5 రోజుల జైలు శిక్ష.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఈ సందర్భంగా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు




నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సీఐ సత్యనారాయణ కోరారు.

# చేదెక్కిన చక్కెర



ముంబై : దేశంలో పెరుగుతున్న చక్కెర ధరలను నియంత్రించడానికి, రాబోయే పండుగ సీజన్‌లో తగినంత లభ్యతను నిర్ధారించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక ముఖ్యమైన చర్యలు తీసుకుంది. ప్రభుత్వం ప్రకారం చక్కెర ధర జూలై 20న కిలోగ్రాముకు రూ..48.18 నుండి ఆగస్టు 20 నాటికి కిలోగ్రాముకు రూ.55.70కి పెరిగింది. ప్రభుత్వం మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అనవసరమైన ధరల పెరుగుదల, నిల్వలు, కృత్రిమ కొరతలను నివారించడానికి చర్యలు తీసుకుంటోంది పండగల వేళ 10 లక్షల టన్నుల చక్కెర దిగుమతికి అనుతించింది కేంద్రం. చక్కెర వ్యాపారులకు 400 టన్నుల స్టాక్ లిమిట్‌ను విధించింది. అయితే చక్కెర నిల్వలపై కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోంది. ఇటీవలి చక్కెర ధరల పెరుగుదలకు ఇథనాల్ ఉత్పత్తిని నిందించడం సరికాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇథనాల్ కోసం మళ్లించే చక్కెర వాటా 2022-23లో సుమారు 12% నుండి 2025-26 నాటికి సుమారు 9%కి తగ్గుతుంది. అంతేకాకుండా, దేశంలో ఉత్పత్తి అయ్యే ఇథనాల్‌లో సుమారు ముప్పావు వంతు ఇప్పుడు ధాన్యాల నుండి, ప్రధానంగా మొక్కజొన్న నుండి ఉత్పత్తి అవుతోంది.ప్రస్తుత చక్కెర ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. వాటిలో ఊహించిన దానికంటే తక్కువ దేశీయ చక్కెర ఉత్పత్తి, పండుగ సీజన్‌కు ముందు పెరిగిన డిమాండ్, చెరకు పంటకు వాతావరణం వల్ల కలిగిన నష్టం, ప్రపంచవ్యాప్తంగా చక్కెర సరఫరా కొరత, పరిశ్రమలోని కొన్ని వర్గాలలో ఊహాగానాలు, నిల్వలు వంటివి ఉన్నాయి.చెరకు పండించే రాష్ట్రాలు మొదట్లో అంచనా వేసిన సుమారు 343 లక్షల మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి సుమారు 306 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుందని అంచనా వేసింది. చెరకు పంటలో రెడ్ రాట్, టాప్ బోరర్ తెగుళ్లు, అలాగే అధిక వర్షపాతం వల్ల ఏర్పడిన నీటి నిల్వ కారణంగా ఉత్పత్తి దెబ్బతింది.అంచనా వేసిన దానికంటే ఉత్పత్తి తక్కువగా ఉన్నప్పటికీ, అక్టోబర్‌లో కొత్త క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు దేశీయ అవసరాలను తీర్చడానికి దేశంలో తగినంత చక్కెర నిల్వలు అందుబాటులో ఉన్నాయి .ప్రపంచవ్యాప్తంగా కూడా చక్కెర ధరలు పెరుగుతున్నాయి. చక్కెర సరఫరా కొరత అనేది ప్రపంచవ్యాప్త పరిణామం, ఇది భారతదేశానికే పరిమితం కాదు. 2026-27 సంవత్సరానికి ప్రపంచ చక్కెర కొరత సుమారు 33 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేయగా, వాతావరణ పరిస్థితులపై ఆందోళనలు ప్రపంచ దృక్పథాన్ని మరింతగా ప్రభావితం చేశాయి. ఫలితంగా అంతర్జాతీయ చక్కెర ధరలు 30 జూన్ 2026న టన్నుకు ౘ474 నుండి 20 ఆగస్టు 2026 నాటికి టన్నుకు ౘ552కు భారీగా పెరిగాయి. రెండు నెలల కన్నా తక్కువ వ్యవధిలోనే 16% పైగా పెరుగుదల నమోదైంది. ఇథనాల్ కార్యక్రమం రైతులకు సహాయపడి, చక్కెర మిల్లులను బలోపేతం చేసింది. భారతదేశం సాధారణంగా సంవత్సరానికి సుమారు 320-340 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెరను ఉత్పత్తి చేస్తుంది. అయితే దేశీయ వినియోగం సుమారు 280-290 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంటుంది . ఉత్పత్తి అధికంగా ఉన్న సంవత్సరాలలో, అదనపు నిల్వలు చక్కెర మిల్లుల నిధులను నిలిపివేసి, చెరకు రైతులకు చెల్లింపులను ఆలస్యం చేయగలవు. అదనపు చక్కెరను ఇథనాల్ వైపు మళ్లించడం ఈ నిర్మాణాత్మక సమస్యను పరిష్కరించడంలో సహాయపడి, చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచింది.ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 2026 ఆగస్టు 20 నాటికి, 2025-26 చక్కెర సీజన్‌కు సంబంధించిన చెరకు బకాయిలలో 97 శాతాన్ని రైతులకు ఇప్పటికే చెల్లించారు. చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో, ప్రభుత్వ మద్దతుపై వాటి ఆధారపడటం కూడా తగ్గింది. 2014 నుండి 2021 మధ్య చక్కెర పరిశ్రమకు సుమారు రూ. 14,600 కోట్ల సబ్సిడీని అందించగా, 2021-22 నుండి అటువంటి సబ్సిడీ ఏదీ ప్రకటించబడలేదు. అదే సమయంలో వినియోగదారులకు చక్కెర ధరలు దీర్ఘకాలంలో స్థిరంగా ఉన్నాయి. ఆగస్టు 2024 మరియు జూలై 2026 మధ్య సంవత్సరానికి సుమారు 3% మాత్రమే పెరిగాయి . నిల్వలకు వ్యతిరేకంగా, సరఫరాను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.